నేటి కందం- నేటికి అందం

తనదగు ప్రత్యేకతతో
మనదగు సద్బుద్ధి గలుగు మాన్యులతోడన్
జనవాహినిగా జెలగుచు
కనువిందిడు యార్కుటౌను కనుగొన బడియెన్

(16-8-1691 యార్క్ టౌన్ కనుగొనబడిన రోజు)

-రాధశ్రీ
సెల్:9494481210

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

చురక

కట్టబడి పెట్టుబడికి
కదిలే జాతి రథచక్రం
కార్పోరేట్ల లాభాలకే
కొనసాగే గతి వక్రం
అభివృద్ధి ధనిక బీద
అంతరాలకది దుర్గం
అది కొందరి వైభోగం
అవునేల సమమార్గం


-వేల్పుల నారాయణ
9440433475

హైదరాబాద్ శుక్రవారం 16-8-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:12 పేజీలు:6 వెల: రూ.1/-

## సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్ట్ ప్రారంభం

-పూసుగూడెంలో పైలాన్ అవిష్కరణ
-మోటార్ ఆన్ చేసి కాలువకు నీళ్లు విడుదల
-మంత్రులతో కలసి గోదావరికి పూజలు

కొత్తగూడెం భద్రాచలం, ఆగష్టు 15 : లక్షలాది ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టను సీఎం




రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. నేటి మధ్యాహ్నం కొత్తగూడెం జిల్లా పూసుగూడెం చేరుకున్న ఆయన ముందుగా సీతారామ ప్రాజెక్టు వద్ద పైలాన్ ఆవిష్కరించారు.. అనంతరం దిగువ కాలువలోని నీళ్లు విడుదల కోసం మోటర్ స్విచ్ ఆన్ చేశారు. ఆ తర్వాత మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలసి గోదావరి జలాలకి పూజలు నిర్వహించారు.

## మోడీతో ఒలింపిక్స్ బృందం భేటీ...



న్యూఢిల్లీ, ఆగష్టు 15: :పారిస్ ఒలింపిక్స్ లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించిన అథ్లెట్ల బృందాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అభినందించారు. ఎర్రకోటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడకలకు అతిథులుగా హాజరైన పారిస్ ఒలింపిక్స్ భారత బృందం క్రీడాకారు లు నేటి మధ్యాహ్నం ప్రధాని నివాసంలో కలిసారు.. ఈ సందర్భంగా షూటర్ మను బాకర్ ఒలింపిక్ పతకం సాధించిన తన పిస్టల్‌ను ప్రధానికి చూపించింది. ఈ పిస్టల్ తోనే పతకాలు సాధించనంటూ ప్రధానికి వివరించింది..ఇక ఒలింపిక్స్‌లో వరుసగా రెండోసారి కాంస్యం సాధించిన భారత హాకీ పురుషుల జట్టు ప్రధానికి ప్రత్యేక కానుకనిచ్చింది. జట్టు ఆటగాళ్లంతా సంతకం చేసిన ఓ జెర్సీ, హాకీ స్టిక్‌ను మోడీకి అందించారు. ఒలింపిక్స్‌లో కాంస్యం అందుకున్న రెజ్లర్ అమన్ సెహ్రావత్ కూడా భారత జెర్సీని ప్రధానికి బహుమతిగా ఇచ్చారు. అనంతరం ప్రధాని క్రీడాకారుల మధ్య కలియ దిరుగుతూ వారితో సంభాషించారు.

ఒలింపిక్స్‌లో వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. "పారిస్ ఒలింపిక్స్‌లో ఈ యువ ఆటగాళ్లు మన జాతీయ పతాకాన్ని రెపరెపలాడించారు. 140 కోట్ల మంది భారతీయుల తరపున మీ అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా. మరిన్ని కొత్త కలలు, ఆశయాలతో ముందుకెళ్దాం. వాటికి సాకారం కోసం నిరంతరం కృషి చేద్దాం" అని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర క్రీడల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష పాల్గొన్నారు.

## బస్ భవన్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు..

-జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎండీ వీసీ సజ్జనార్



హైదరాబాద్, ఆగష్టు 15 :హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో గురువారం స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. సంస్థ ఉన్నతాధికారులతో కలిసి మహనీయుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి వారిని స్మరించుకున్నారు.

అనంతరం టీజీఎస్‌ఆర్టీసీని ఆదరిస్తోన్న ప్రజలకు, సంస్థ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని, ప్రతి పౌరుడు దేశ పురోభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆర్టీసీ ఉద్యోగులు ముఖ్య భూమిక పోషించారని గుర్తు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని ఆర్టీసీ సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ విజయవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఇప్పటి వరకు 77కోట్ల మందికి పైగా మహిళలను సిబ్బంది సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చారని తెలిపారు.

పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసేందుకు యాజమాన్యం ప్లాన్ చేస్తోందన్నారు. ప్రజలకు పర్యావరణహితమైన ప్రయాణ అనుభవం కలిగించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోం దన్నారు. త్వరలోనే హైదరాబాద్ నగరంతో పాటు జిల్లాలకు సంస్థ వాటిని నడిపేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

## మాట నిలుపుకున్నాం సీఎం రేవంత్ రెడ్డి.

హైదరాబాద్, ఆగష్టు 15ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు నేడు రెండు లక్షల రుణమాఫీ చేశామని అంటూ చీము నెత్తురు, సిగ్గు శరం ఉంటే హరీశ్ రావు తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వైరాలో జరిగిన ఒక కార్యక్రమంలో రేవంత్ మూడో విడత రుణ మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు..

రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని చెప్పారు. రాహుల్ ఇచ్చిన మాట ప్రకారం 2లక్షల రుణమాఫీ చేశామన్నారు రేవంత్. ఇవాళ ఒక రోజే 18 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. దేశంలో ఇంత పెద్ద మొత్తం రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 140 కోట్ల మంది స్వేచ్ఛావాయువులు పీల్చే విధంగా కాంగ్రెస్ స్వాతంత్ర్యం తెచ్చిందన్నారు. మూడు విడుతల్లో 31 వేల కోట్లతో రైతులకు రుణ విముక్తి చేశామన్నారు రేవంత్.దీంతో తాము ఇచ్చిన మాట ప్రకారం ఆగస్ట్ 15 లోగా రైతుల రుణమాఫీని సంపూర్ణంగా చేశామని అన్నారు. దీంతో అసెంబ్లీ సవాల్ చేసిన విధంగా హరీశ్ రాజీనామా చేస్తే సిద్దిపేటకు పట్టిన పీడ విరగడ అవుతుందని ధ్వజమెత్తారు. ఒకవేళ రాజీనామా చెయ్యకపోతే అమరుల స్థూపం దగ్గర హరీష్ ముక్కు నేలకు రాసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్. బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం జిల్లా రైతులకు బేడీలు వేసి జైల్లో పెట్టిందన్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అంటుండు..ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు గుండు సున్నా వచ్చినా కేటీఆర్, కేసీఆర్ కు బుద్ధి రావడం లేదన్నారు. ప్రజలే తప్పు చేశారన్నట్టుగా కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ బతుకు బస్టాండ్ అయ్యిందని ధ్వజమెత్తారు. ఖమ్మం గడ్డ ..కాంగ్రెస్ అడ్డా అని రేవంత్ రెడ్డి అన్నారు. 8 నెలల్లోపే రూ.2 లక్షల రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నామన్నారు. కాగా, 2026 కల్లా సీతారామ పూర్తి చేస్తామని, ఎన్ని నిధులు అవసరమైనా తెస్తామన్నారు రేవంత్.

## హైదరాబాద్‌లో దంచికొడుతున్న వాన

హైదరాబాద్, ఆగష్టు 15 :హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. మధ్యాహ్నం వరకు ఎండతో ఉక్కపోత ఉండగా.. సాయంత్రానికి ఒక్కసారిగా చల్లబడింది. ఆ తర్వాత మేఘాలు కమ్మేయడంతో వాన దంచికొడుతున్నది. శేరిలింగంపల్లి, మియాపూర్, పటాన్‌చెరు, కూకట్‌పల్లి, అమీర్‌పేట, ఖైరతాబాద్, పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, ఆల్వాల్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది.

## రుణమాఫీ అమలుతో మా జన్మధన్యమైంది

-త్వరలోనే రైతు భరోసా పథకాన్ని ప్రారంభించబోతున్నాం
-రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారని
-రుణమాఫీపై విపక్షాలు రంధ్రాన్వేషణ చేస్తున్నాయి
-రెండు లక్షల రూపాయాల వరకు రుణమాఫీ చేసి చూపిస్తున్నాయి
-ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచాము
-ప్రభుత్వ ఆస్పత్రుల ఆధునీకరణకు కట్టుబడి ఉన్నాం
-స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ జెండాను ఎగుర వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: వరంగల్ డిక్లరేషన్ అమలులో భాగంగా రుణమాఫీ చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రుణమాఫీ అసాధ్యమని కొందరు వక్రభాష్యం చెప్పారని, రెండు లక్షల రూపాయాల వరకు రుణమాఫీ చేసి చూపిస్తున్నామని, రుణమాఫీపై విపక్షాలు రంధ్రాన్వేషణ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. సాంకేతిక కారణాలతో కొందరికి రుణమాఫీ అందడంలేదని, అలాంటి వారిని గుర్తించి రుణమాఫీ అమలు చేస్తామన్నారు. కలెక్టరేట్ లో కౌంటర్లు ఏర్పాటు చేసి రుణమాఫీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రుణమాఫీ అమలుతో మా జన్మధన్యమైందని భావిస్తున్నామన్నారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయ జెండాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎగురవేశారు. తెలంగాణ ప్రజలను ఉద్దేశించి రేవంత్ ప్రసంగించారు. అమెరికా పర్యటనలో ప్రపంచ అధ్యక్షుడితో సమావేశం సానుకూలంగా జరిగిందని, తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చేందుకు ప్రపంచ బ్యాంక్ అంగీకరించిందని పేర్కొన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో రెండు ఇప్పటికే అమలు చేశామని, ఆరోగ్య శ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకొచ్చామని, ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని, ప్రభుత్వ ఆస్పత్రుల ఆధునీకరణకు కట్టుబడి ఉన్నామని రేవంత్ తెలియజేశారు. 43 లక్షల మందికి రూ.500 గ్యాస్ సిలిండర్ అందుతోందని కొనియాడారు. అర్హులైన అందరికీ రైతు భరోసా అందిస్తామని, గత ప్రభుత్వం అనర్హులకు రైతుబంధు ఇచ్చిందని మండిపడ్డారు. త్వరలోనే రైతు భరోసా పథకాన్ని ప్రారంభించబోతున్నామని రేవంత్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

-వరుసగా 11వ సారి జాతీయ జెండాను ఎగురవేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, ఆగష్టు 15: : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి ప్రత్యేక వస్త్ర ధారణతో ఆకట్టుకున్నారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రత్యేకంగా కనిపించే ప్రధాని.. ఈ సారి కూడా వైవిధ్యంగా తయారయ్యారు. ఈ ప్రత్యేక వేడుకల్లో మోదీ డ్రెస్సింగ్ స్టైలే కాదు.. ఆయన ధరించే తలపాగాలు ప్రత్యేకంగా వార్తల్లో నిలుస్తుంటాయి. మొదటిసారి ప్రధాని అయినప్పటి నుంచీ మూడో తఫా వరకూ ఏటా ఈ సందర్భాల్లో వేర్వేరు



తలపాగాలు ధరిస్తూ కనిపించారు. ఈ క్రమంలో వైవిధ్య భరితమైన ప్రత్యేక తలపాగాలను ధరించే సంప్రదాయాన్ని ప్రధాని మోదీ ఈసారి కూడా కొనసాగించారు.

గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వరుసగా 11వ సారి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మోదీ తెల్లటి కుర్తా పైజామాతోపాటు లేత నీలం రంగు బంద్‌గాలా జాకెట్ ధరించారు. ముఖ్యంగా ఆయన ఇవాళ రాజస్థానీ లెహెరియా ప్రింట్ తలపాగా ధరించారు. నారింజ, పసుపు, ఆకుపచ్చ రంగులు మిళితం చేసి దీన్ని రూపొందించారు. ఈ తలపాగాతోనే మోదీ ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి ప్రసంగించారు.

ఇక గతేడాది (2023) స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం సందర్భంగా ప్రధాని మోదీ పసుపు, ఆకుపచ్చ, ఎరుపు రంగుల కలయికతో తయారు చేసిన రాజస్థానీ బంధాని ప్రింట్ తలపాగాను ధరించారు. ఇక అంతక్రితం ఏడాది 2022లో ఎరుపు రంగు నమూనా, కుంకుమ పువ్వు రంగులో ఉన్న పొడవాటి తోక ఉన్న తలపాగాను మోదీ ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. 2021లో 'కోల్హాపురీ ఫెతా'గా పిలిచే పొడవైన కాషాయ రంగు తలపాగా చుట్టుకున్నారు. 2020లో కాషాయం, పసుపు రంగుతో ఉన్న తలపాగా.. కాషాయ అంచు ఉన్న తెల్లటి కండువాను ధరించారు. ఇక 2019 స్వాతంత్ర్య వేడుకల్లో రాజస్థానీ సంప్రదాయ ఇంద్రధనస్సు తలపాగాను అలంకరిం చుకున్నారు. ఇలా ఏటా ఏదో ఓ ప్రత్యేక తలపాగాతో మోదీ ఆకట్టుకున్నారు.

## తెలంగాణలో క్రీడలకు మంచి భవిష్యత్తు

- సమిష్టి కృషితోనే అద్భుత ఫలితాలు సాధ్యమవుతాయి
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి
- ఎల్ బి స్టేడియంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్)తెలంగాణ రాష్ట్రంలో క్రీడలకు మంచి రోజులు వచ్చాయని, ఇక ముందు నుంచి అన్ని శుభ పరిణామాలేనని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి అన్నారు. ఈరోజు ఎల్ బి స్టేడియంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రాష్ట్రంలో నూతన క్రీడా విధానం తీసుకురావడంతోపాటు , స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మాణం, గోల్ఫ్ క్లబ్ ఏర్పాటుతోపాటు వివిధ జాతీయ,అంతర్జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణపై దృష్టి సారించడం వంటి కార్యక్రమాలతో క్రీడల అభివృద్ధి ద్విగిణికృతం అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర శాసనసభ చరిత్రలోనే క్రీడాభివృద్ధిపై జరగనంత చర్చ మొన్న ముగిసిన శాసనసభ సమావేశంలో జరిగిందని శాసనసభలో ముఖ్యమంత్రి గారు క్రీడల పై చేసిన ప్రకటన తెలంగాణ క్రీడాకారులకు ఎంతో బలం చేకూరుస్తోందని ఆయన అన్నారు. ఇటీవల జరిగిన ప్యారిస్ ఒలంపిక్స్ లో తెలుగు క్రీడాకారులతోపాటు మన దేశ క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచిన పతకాలు అందుకోలేకపోయామని, ఈరోజు నుంచే వచ్చే ఒలంపిక్స్ పై దృష్టి సారించి అద్భుత ఆటకు -పతక సాధనకు ఉన్న చిన్న తేడాను గమనించి లాస్ ఏంజిల్స్ లో జరగబోయే ఒలంపిక్స్ లో తెలంగాణ నుండే రెండు అంకెల పతకాలు రావాలని ఆయన అభిలాషించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని క్రీడల బడ్జెట్ పెంచి రాబోయే రోజుల్లో తెలంగాణలో వివిధ క్రీడా కార్యక్రమాలకు రూపకల్పన చేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వివిధ క్రీడా కార్యక్రమాలు విజయవంతం కావాలంటే స్పోర్ట్స్ అథారిటీ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. చైర్మన్ నుండి చెప్రాసీ వరకు ఎండి నుండి గ్రౌండ్ సిబ్బంది వరకు సమన్వయంతో పని చేసినప్పుడే అనుకున్న పలితాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ వీసీడఎండి సోని బాలాదేవి మాట్లాడుతూ, క్రీడాకారుల మధ్య స్వాతంత్ర దినోత్సవం జరుపుకోవడం సంతోషకరమని, రానున్న రోజుల్లో స్పోర్ట్స్ అథారిటీ మరింత క్రియాశీలకంగా పనిచేయాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు శ్రీమతి అనురాధ,చంద్రారెడ్డి రవీందర్, శ్రీలత,సుజాత సూర్య లత, ఇంజనీర్ అశోక్ కుమార్ స్పోర్ట్స్ అథారిటీ సిబ్బంది కోతులు నాలుగవ తరగతి సిబ్బంది క్రీడాకారులు క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు




# బహుముఖ ప్రజ్ఞాశాలి అటల్ బిహారీ వాజ్‌పాయి !

**(16 ఆగష్టు "అటల్ బిహారీ వాజ్‌పాయి 6వ వర్ధంతి" సందర్భంగా)**

ఆయన ఆజన్మ బ్రహ్మచారి. అజాతశత్రువు. బహుముఖ ప్రజ్ఞాశాలి. వివాదరహితులు. పార్టీలకు అతీతంగా అందరు మెచ్చిన సర్వోత్తమ వ్యక్తిత్వం ఆయన స్వంతం. కవి, రచయిత, వక్త, రాజకీయ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మచ్చలేని ఆదర్శమూర్తి, సరళ జీవనశైలి లాంటి ఆకర్షణీయ లక్షణాలు మూర్తీభవించిన ప్రేమ మూర్తి మన మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పాయి. రాజకీయ భీష్ముడిగా పేరు తెచ్చుకొని ప్రతి పక్ష పార్టీ నాయకుల చేత సహితం ప్రశంసలు అందుకున్న వాజ్‌పాయి జీవితం ఆసాంతం నైతికత, నిస్వార్థ ఆలోచనలకు పట్టం కట్టడం ఆయనకు మాత్రమే సుసాధ్యం. పదవి కోసం కాకుండా ప్రజా శ్రేయస్సు కోసం జీవితాన్ని ధార పోసిన పరమ దేశభక్తుడు, భరతమాత ముద్దు బిడ్డ.

బాల్యం, విద్యాభ్యాసం :

25 డిసెంబర్ 1924న మధ్య తరగతి బ్రహ్మణ కుటుంబంలో కృష్ణాదేవి, కృష్ణబిహారీ దంపతులకు గ్వాలియర్‌లో జన్మించిన అటల్ బిహారీ వాజ్‌పాయి పాఠశాల విద్యను సరస్వతి శిశుమందిర్‌లో, గ్వాలియర్ విక్టోరియా కాలేజీలో చేరి హిందీ, ఆంగ్లం, సంస్కృతంలో బిఏ పట్టభద్రుడైనాడు. కాన్పూర్‌లో ప్రథమ శ్రేణిలో ఎం ఎ రాజనీతిశాస్త్రం పూర్తి చేశారు. ఆర్య సమాజ్ యువ విభాగ సామాజిక కార్యకర్తగా సేవా జీవితాన్ని ప్రారంభించి 1944లో ఆ విభాగ కార్యదర్శిగా, 1939లో ఆర్ ఎస్ ఎస్‌లో చేరి బాబా ఆమ్టే ప్రేరణతో 1040-44లో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరు అయ్యారు. 1947లో ఆర్. ఎస్. ఎస్. పూర్తి స్థాయి సేవకుడు లేదా ప్రచారక్‌గా భాధ్యతలు తీసుకున్నారు. దేశ విభజన విషాద సమయంలో న్యాయశాస్త్ర విద్యను మధ్యలోనే ఆపి వేశారు. ఆర్ ఎస్ ఎస్ విస్తారక్‌గా యూపీలో సేవలు అందిస్తూనే దీన్ దయాల్ ఉపాధ్యాయ నడుపుతున్న రాష్ట్రధర్మ, పాంచజన్య, స్వదేశ్, వీర్ అర్జున్ లాంటి పత్రికల్లో కూడా పని చేశారు. అటల్ బిహారీ వాజ్‌పాయి జీవితాంతం బ్రహ్మచార్యం పాటించి, తన జీవితాన్ని భరతమాత సేవకు అంకితం చేశారు.

రాజకీయ రంగ ప్రవేశం:

ఆగష్టు 1942లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 23 రోజుల పాటు అరెస్టు అయ్యారు. 1951లో భారతీయ జనసంఘ్ రాజకీయ పార్టీలో దీన్ దయాల్ ఉపాధ్యాయతో కలిసి సేవలు అందిస్తూ అనతికాలంలోనే శ్యాంముఖర్జీ అనుయాయిగా, జనసంఘ్ నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. 1957లో బల్రాపూర్ నియోజకవర్గం నుంచి తొలిసారి ఎం పీగా ఎన్నికై పార్లమెంట్‌లో అడుగిడి తన వాగ్ధాటితో ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఖ్యాతి గడించాడు. అటల్ వాగ్ధాటి, సంస్థాగత నైపుణ్యాల కారణంగా 1968లో జనసంఘ్ జాతీయ అధ్యక్షుడి స్థాయికి ఎదిగారు. 1975-77 మధ్య ఎమర్జన్సీ కాలంలో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో జనసంఘ్‌ను కొత్త కూటమి అయిన జనతా పార్టీలో విలీనం చేశాడు. 1977లో న్యూఢిల్లీ నుంచి ఎం పీగా ఎన్నికై మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల మంత్రిగా సేవలు అందించారు. 1979లో జనతా పార్టీ విచ్ఛిన్నం అయ్యే నాటికే వాజ్‌పాయి గౌరవప్రదమైన రాజకీయ అనుభవజ్ఞుడైన నాయకుడిగా ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. 1980లో ఎల్ కె అద్వానీ, బైరాన్ సింగ్ షెకావత్ లాంటి నాయకులతో కలిసి భారతీయ జనతా పార్టీ (భాజపా)ని స్థాపించి తొలి అధ్యక్షుడిగా సేవలందించారు. 1984 ఎన్నికల్లో రెండు ఎంపీ సీట్లు మాత్రమే గెలుపొందినప్పటికీ లోకసభలో విపక్ష నేతగా కొనసాగారు. తదనంతరం మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక లాంటి అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలు సాధిస్తూ భాజపా తన స్థానాన్ని పటిష్ట పరచుకుంటూ ముందుకు సాగింది.

ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పాయి:

1996లో నిర్వహించిన ఎన్నికల్లో భాజపా విజయం సాధించిన పిదప వాజ్‌పాయి 10వ ప్రధానమంత్రిగా 1996-2004 కాలంలో మూడు సార్లు (1996లో 13 రోజులు, 1998-99లో 13 నెలలు, 1999-2004లో పూర్తి కాలం) భాద్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ప్రధాని వాజ్‌పాయి నేతృత్వంలో మే 1998లో పోఖ్రాన్ ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలు నిర్వహించి అంతర్జాతీయ స్థాయిలో భారత్ తన సత్తా చాటి "జై విజ్ఞాన్" అనే నినాదాన్ని ఇచ్చారు. 1999లో పాకిస్థాన్‌తో శాంతి కోసం చర్చలు ప్రారంభించడం, లాహోర్ ఒప్పందం, ఢిల్లీ - లాహోర్ బస్సు సౌకర్యాన్ని ప్రవేశపెట్టడంలో ప్రధాని వాజ్‌పాయి చొరవ చూపారు. మే 1999లో కార్గిల్ సరిహద్దు ఎత్తైన పర్వత ప్రాంతాల్లో నియంత్రణ రేఖ దాటి భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్థానీ సైన్యం, ఉగ్ర మూకలను తుదముట్టించడానికి జరిగిన భీకర యుద్ధంలో పాకిస్థాన్‌ను ఓడించి భారత్‌కు విజయం చేకూర్చారు. 1999లో 3వ సారి ప్రధానిగా ఉన్న సమయంలో తాలిబాన్లు ఇండియన్ ఎయిర్ లైన్స్ విమానాన్ని హైజాక్ చేసిన సందర్భంలో ఉగ్రవాది మౌలానా మసూద్ అజహర్‌ను వారికి అప్పగించి ప్రయాణీకులను విడుదల చేయించారు. ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహిస్తూ ఆర్థిక సంస్కరణలు చేపట్టారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, పిఎం గ్రామీణ సడక్ యోజన లాంటి ప్రాజెక్టులతో దేశవ్యాప్తంగా రవాణా మౌలిక వనరులను అభివృద్ధి చేయగలిగారు. రెండు దశాబ్దాల తర్వాత జరిగిన యూఎస్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారత పర్యటనతో ఇరు దేశాల మధ్య సంబంధాలు బలపడడం ప్రారంభమైనాయి. 2001లో పార్లమెంట్ దాడి, 2002లో గుజరాత్ అల్లర్లు జరిగిన సందర్భాల్లో వాజ్‌పాయి తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు. 2004లో జరిగిన ఎన్నికల్లో భాజపా ఓడిపోవడంతో ప్రతిపక్ష నేతగా ఉండడానికి ఇష్టపడని కారణంగా అద్వానీకి ఆ భాధ్యతలు అప్పగించి 2005లో క్రియాశీల రాజకీయాల నుంచి నిష్క్రమించి ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా విముఖత చూపారు.

వాజ్‌పాయిని వరించిన పురస్కారాలు:

పూర్తి కాలం సేవలందించిన కాంగ్రేసేతర ప్రధానిగా అటల్ గుర్తింపు పొందారు. తన జీవిత కాలంలో 9 సార్లు పార్లమెంట్‌కు ఎంపీగా, 2 సార్లు రాజ్యసభ ఎంపీగా అమూల్య సేవలందించిన వాజ్‌పాయిని పలు పురస్కారాలు వరించాయి. 1992లో "పద్మవిభూషణ్", 1993లో యూనివర్సిటీ "డీలిట్" గౌరవం, 1994లో "లోకమాన్య తిలక్ పురస్కారం/ఉత్తమ పార్లమెంటేరియన్ పురస్కారం/గోవింద్ వల్లబ్‌పంత్ పురస్కారం", 2014లో "భారత రత్న" పౌర పురస్కారాలను అందుకున్నారు.

అనారోగ్యం:

2009లో స్ట్రోక్ రావడంతో పాటు మధుమేహం, డిమెన్షియా, పక్షవాతం, మాట క్షీణించడంతో మనుషుల్ని సహితం గుర్తు పట్టలేనంతగా అనారోగ్యం పాలు కావడంతో వీల్ చైర్‌కు మాత్రమే పరిమితం అయ్యారు. తన 93వ ఏట 16 ఆగష్టు 2018న ఢిల్లీలో అటల్ బిహారీ వాజ్‌పాయి తుది శ్వాస విడిచారు. అటల్ బిహారీ వాజ్‌పాయికి ప్రజలు ఇచ్చిన అపార గౌరవం ముందు ఇతర అవార్డులు చాలా చిన్నవిగానే కనిపిస్తాయి.

పెళ్లి చేసుకోనప్పటికీ నమిత అనే అమ్మాయిని దత్తత తీసుకొని పెంచారు. ప్రకృతి ప్రేమికుడైన వాజ్‌పాయి భారతీయ సంగీతం, నాట్యాలను అమితంగా ఇష్టపడే వారు. స్వతహాగా కవి అయిన వాజ్‌పాయి కవితాత్మకంగా, జనరంజకంగా ప్రసంగించడంలో దిట్టగా అందరి మన్ననలు పొందారు. అర్ధ శతాబ్దం పాటు భారతీయ రాజకీయ యవనికపై చెరగని ముద్ర వేసిన వాజ్‌పాయి జీవితం ఓ తెరిచిన పుస్తకం. ఆయన కార్యదక్షత అనన్య సామాన్యం. వాజ్‌పాయి సరళ జీవితం, సర్వోత్తమ ప్రతిభ, పాటించిన నైతిక జీవనశైలి నేటి రాజకీయవేత్తలకు పాఠ్యాంశంగా నిలుస్తున్నదనడంలో సందేహం లేదు.

"అటల్ అమర్ రహే".

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

# చిత్తూరు జిల్లాకు కృష్ణానదీ జలాల మళ్లింపు

## – మంత్రి సత్యకుమార్ యాదవ్

తిరుపతి, ఆగష్టు 15చిత్తూరు ప్రజల దాహార్తిని తీర్చడానికి కృష్ణా జలాలను చిత్తూరుకు మళ్లించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఆయన చిత్తూరు పోలీస్ పేరెంట్ గ్రౌండ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతిని ఉద్దేశించి ప్రసంగించారు.




ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ? జిల్లా సమగ్ర అభివృద్ధికి, అన్నదాతల మోములో చిరునవ్వులు నింపేందుకు జిల్లాకు కృష్ణా జలాలను తీసుకురానున్నట్లు వివరించారు. కృష్ణా జలాల కారణంగా జిల్లాలో తాగునీరు, సాగునీరు అవసరాలు తీరుతాయని, జిల్లా సస్యశ్యామలం అవుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. పాలనలో బాధ్యత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు, ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం జిల్లా, డివిజన్, మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలోని 2,71,442 మంది పింఛన్ దారులకు ఒకటవ తారీఖున పెంచిన పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పించను మొత్తాలను పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సామాన్యులకు మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.

తొలుత మంత్రి సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా అభివృద్ధిని వివరిస్తూ జరిగిన శకటాల ప్రదర్శనను పరిశీలించారు. విద్యార్థుల నృత్యాలను ఆసక్తిగా తిలకించారు. ఉత్త ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు, కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, డీఆర్ఓ పుల్లయ్య, డ్వామా పీడీ రాజశేఖర్, చిత్తూరు పార్లమెంట్ సభ్యుడు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, చిత్తూరు నగర మేయర్ అముద, చిత్తూరు శాసనసభ్యుడు గురజాల జగన్మోహన్ నాయుడు, పూతలపట్టు శాసనసభ్యులు మురళీ మోహన్, గంగాధర నెల్లూరు శాసనసభ్యుడు థామస్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ సేవలను అభినందించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



హైదరాబాద్ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూ స్); : రాజ్ భవన్ యందు రాష్ట్ర గవర్నర్ మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జిష్ణు దేవ్ వర్మ అధ్యక్షతన అత్యవసర జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లు మరియు రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యుల సమావేశమును రాజ్ భవన్ దర్బార్ హాలుయందు నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి జిల్లాలో జరుగుతున్న సేవా కార్యక్రమాలను రాష్ట్ర గవర్నర్ గారికి వివరించటం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు గ్రామీణ ప్రాంత ప్రజల వరకు చేరేటట్లు మరింత విస్తృత పరచాలని తెలుపుతూ సాయి చౌదరిని అభినందించారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారిని శాలువాలతో అన్ని జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ లు సత్కరించటం జరిగిందని వికారాబాద్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ సాయి చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ మరియు గవర్నర్ గారి ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్లు మరియు తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన చంద్రబాబు

గుడివాడ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ); కృష్ణా జిల్లా గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబతోపాటు ఆయన సతీమణి నారా భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. "దివంగత ఎన్టీఆర్ అడుగుజాడల్లో తమ ప్రభుత్వం పయనిస్తోంది. మాది పేదల ప్రభుత్వం. ఆర్థిక కష్టాలున్నప్పటికీ సామాజిక పింఛన్లు పెంచి అందిస్తున్నాం. పేదల ఆకలి తీర్చేందుకు నేటి నుంచి 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నాం. ఈ కార్యక్రమానికి విరాళాలు ఇచ్చి ప్రజలు భాగస్వాములు కావాలి. పుట్టినరోజు, పెళ్లి రోజు, శుభకార్యాల రోజున విరాళాలు ఇస్తే మీ పేరున భోజనం పెడతాం' అని తెలిపారు. అనంతరం పేదలతో కలిసి చంద్రబాబు దంపతులు భోజనం చేశారు.

# భారతదేశ రక్షణ రంగం 'ఆత్మనిర్భర్'గా మారుతోంది

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా భారతదేశం రక్షణలో 'ఆత్మనిర్భరత'ను సాధిస్తోందని, అంతర్జాతీయ తయారీ కేంద్రంగా ఎదుగుతోందని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని ప్రతిష్ఠాత్మక ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి శ్రీ మోదీ ప్రసంగించారు.

ఒకప్పుడు రక్షణ బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఆయుధాలు/పరికరాలను విదేశాల నుంచి కొనుగోలు చేసేందుకు వినియోగించేవారని, అయితే తమ ప్రభుత్వం దేశాన్ని స్వావలంబనగా మార్చేందుకు స్వదేశీ తయారీపై దృష్టి సారించిందని ప్రధాని చెప్పారు. అనేక సానుకూల స్వదేశీ జాబితాల నోటిఫికేషన్‌తో సహా పలు నిర్ణయాలను తీసుకున్నందుకు రక్షణ మంత్రిత్వ శాఖ, సాయుధ దళాలను ఆయన ప్రశంసించారు, ఇందులో 5,600 కంటే ఎక్కువ వస్తువులు భారతీయ పరిశ్రమల నుంచి మాత్రమే నిర్ణీత వ్యవధిలో ప్రకారం కొనుగోలు చేస్తున్నారు. ఒకప్పుడు పూర్తిగా రక్షణ పరికరాల దిగుమతులపై ఆధారపడిన భారత్ నేడు అనేక దేశాలకు ఎగుమతి చేస్తోందని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రభుత్వ నిరంతర ప్రయత్నాల కారణంగా, వార్షిక రక్షణ ఉత్పత్తి 2023-24లో రికార్డు స్థాయిలో రూ.1.27 లక్షల కోట్లకు చేరుకుంది. అదే ఆర్థిక సంవత్సరంలో, రక్షణ ఎగుమతులు 2022-23 కంటే 32.5 శాతం వృద్ధితో రికార్డు స్థాయిలో రూ.21,083 కోట్లకు చేరుకున్నాయి. అదనంగా, 2024-25 మొదటి త్రైమాసికంలో రక్షణ ఎగుమతుల్లో భారీ పెరుగుదల కనిపించింది. మొదటి త్రైమాసికంలో రూ. 6,915 కోట్ల విలువైన రక్షణ పరికరాలు ఎగుమతి అయ్యాయి. ఇది 2023-24 మొదటి త్రైమాసికంలో రూ. 3,885 కోట్లతో పోలిస్తే 78 శాతం పెరిగింది.

2016 సర్జికల్ స్ట్రైక్, 2019 వైమానిక దాడులను ప్రస్తావిస్తూ, దేశం తీవ్రవాద దాడులకు గురైన పరిస్థితి కూడా ఉండేదని గుర్తు చేశారు. కానీ నేడు ధైర్యంగా, బలంగా నిలవగలిగామని, దేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు హాని కలిగించడానికి ప్రయత్నించే ఎవరికైనా సాయుధ దళాలు తగిన సమాధానం ఇస్తున్నాయని శ్రీ మోదీ చెప్పారు. మాతృభూమికి నిస్వార్థంగా సేవలందిస్తున్న వీర సైనికులను చూసి దేశం గర్విస్తోందని ఆయన అన్నారు.

అన్ని రంగాలలో పెరుగుతున్న మహిళల పాత్రపై ప్రధాన మంత్రి మాట్లాడుతూ మహిళలు కేవలం దేశ పురోభివృద్ధిలో పాల్గొనడమే కాకుండా నాయకత్వ పాత్ర పోషిస్తున్నారని ఉద్ఘాటించారు. "అది ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లేదా అంతరిక్ష రంగం ఏదైనా కావచ్చు, మన దేశంలో నారీ శక్తి నిరంతరం అభివృద్ధి చెందుతున్న పరిణామాన్ని మనం చూస్తున్నాము" అని ప్రధానమంత్రి శ్రీ మోదీ అన్నారు.

# మన దేశం ప్రపంచంలోనే గొప్పదిగా ఎదుగుతుంది- ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :మన దేశం ప్రపంచంలోనే గొప్పదిగా ఎదుగుతుందనే తిరుగులేని నమ్మకాన్ని కల్పించడంతో పాటు మన ఆశావహ భవిష్యత్తును ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం సచేతనంగా చిత్రీకరించిందని కేంద్ర సంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

'ఎక్స్' మాధ్యమంలో చేసిన పోస్టులో శ్రీ షెకావత్.. "మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ భారత్‌ను ఉద్దేశించి చేసిన తన 11వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం మన ఆశావహ భవిష్యత్తును సచేతనంగా చిత్రీకరించడంతో పాటు ప్రపంచంలోనే గొప్పదిగా మన దేశం ఎదుగుతుందనే తిరుగులేని నమ్మకాన్ని కల్పించింది. గత దశాబ్దకాలంలో భారత్ ప్రపంచ మేలు కోసం ధైర్యం చేసే, శ్రద్ధ చూపే, మార్పు దిశగా నడిచే నూతన భారత్‌గా మారిపోయింది. ఈ నూతన భారత్ సమ్మిళిత వృద్ధితో సాధించే ప్రపంచ కీర్తిని ఆశిస్తోంది. ఈ నూతన భారత్ వలస పాలన పరదాను వదిలేసి వారసత్వ, సంప్రదాయ విలువలను గర్వంగా ధరించడంతో పాటు ప్రపంచాన్ని సైతం తన తోవలో నడవాలని కోరుతోంది. ప్రజల చేత సాగే పరిపాలన ఉన్న నూతన భారత్.. సుపరిపాలన, ప్రజాస్వామ్య నాయకత్వంపై కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుంది." అని పేర్కొన్నారు.

# 'మేడ్ ఇన్ ఇండియా చిప్' ను అభివృద్ధి చేయాలన్న కలను సాకారం చేసే సామర్థ్యం దేశానికి ఉంది: ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించేందుకు, దేశ అధిక వృద్ధిని నమోదు చేసేందుకు.. భవిష్యత్ లక్ష్యాలను 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం ఎర్రకోటపై నుంచి చేసిన ప్రసంగంలో పేర్కొన్నారు.

సెమీకండక్టర్ల ఉత్పత్తిలో ప్రపంచంలో ఉన్నత స్థానానికి ఎదగడానికి దేశానికి ఉన్న నిబద్ధతను వివరించారు. "ఒకప్పుడు మొబైల్ ఫోన్లను దిగుమతి చేసుకునేవాళ్లం, కానీ నేడు దేశంలో తయారీ వ్యవస్థనే సృష్టించాం. ప్రస్తుతం భారత్, ఫోన్ల తయారీకి కేంద్రంగా అవతరించి.. ప్రపంచానికి ఎగుమతి చేసే స్థితికి చేరుకుంది" అని ఆయన పేర్కొన్నారు.

సెమీకండక్టర్లు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ మన భవిష్యత్తుతో విడదీయరాని సంబంధం కలిగి ఉన్నాయని ప్రధాని పేర్కొన్నారు. ఇండియన్ సెమీకండక్టర్ మిషన్ పై ప్రస్తుతం పనిచేయడం ప్రారంభించామని మోదీ తెలిపారు. ప్రతి పరికరానికి 'మేడ్ ఇన్ ఇండియా' చిప్ ఎందుకు ఉండకూడదని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. ఈ కలను సాకారం చేసుకునే సామర్థ్యం మన దేశానికి ఉందని... అందువల్ల ఉత్పత్తితో పాటు, సెమీకండక్టర్ల సంబంధిత పనులు భారత్ లోనే జరుగుతాయని ఆయన అన్నారు. ప్రపంచానికి సంపూర్ణ పరిష్కారాలు అందించే సత్తా, సాధనాలు భారత్‌లో ఉన్నాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# రూ 50 వేలు లంచం తీసుకుంటున్న డిప్యూటి కలెక్టర్ ను అదుపులోకి తీసుకున్న ఎసిబి

మహారాష్ట్ర ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్)ఓ గిరిజనుడి భూ వ్యవహారానికి సంబంధించి రూ 50 వేలు లంచం తీసుకుంటున్న స్థానిక డిప్యూటి కలెక్టర్ సంజీవ్ జాధవర్‌ను ఎసిబి అదుపులోకితీసుకుంది. ఈ విషయాన్ని అధికారులు బుధవారం తెలిపారు. ఓ గిరిజన వ్యక్తి మరో గిరిజనుడి నుంచి భూమి కొనుగోలు చేయాలనుకున్నాడు. దీనికి సంబంధించి క్రయవిక్రయ లావాదేవీల అనుమతికి మహారాష్ట్రలోని ఫల్ఘార్ జిల్లా కలెక్టరు కార్యాలయాన్ని ఆశ్రయించారు. ఈ నెల 1న అర్జీ పెట్టుకున్నాడు. ఈ దశలో డిప్యూటీ కలెక్టరు ఇందుకు లంచం అడిగినట్లు తెలిసింది. దీనితో ఈ వ్యక్తి అదేరోజు అవినీతి నిరోధక శాఖ వద్దకు వెళ్లి సంగతి తెలిపాడు. సబ్ కలెక్టరు తరపున గుమాస్తా బేరానికి దిగడం, చెప్పినట్లుగా రూ 50 వేలు సబ్‌కలెక్టరుకు అప్పగించే దశలో ఎసిబి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. అవినీతి నిరోధక చట్టం పరిధిలో ఆయనను అరెస్టు చేసి ఈ నెల 17 వ తేదీ వరకూ పోలీసు కస్టడీకి తరలించారు.

# కుమార్తెతో పవన్ సెల్ఫీ

## -కాకినాడలో తండ్రి,కుమార్తె సందడి..
## -ఆద్యతో పవన్ సెల్ఫీ..
## -నెట్టింట పెద్ద ఎత్తున వైరల్..

కాకినాడ, ఆగష్టు 15 : కుమార్తెని ఇష్టపడని తండ్రి ఎవరైనా ఉంటారా... అది సెలబ్రిటీ అయినా సామాన్యుడైనా ఎవరైనా సరే తనయ పట్ల మక్కువ చూపాల్సిందే. దీనికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా అతీతులేం కాదు. గతంలో రేణు దేశాయ్. ఓపెన్




హార్ట్ విత్ ఆర్కే కార్యక్రమంలో పవన్‌కు ఆయన కుమార్తె ఆద్యతో ఉన్న అనుబంధం గురించి వివరించారు.

కానీ ఇటీవలి కాలంలో పవన్ చాలా సందర్భాల్లో అది అక్షరాలా నిజం అని చెప్పకనే చెప్పారు. ఇక ఇవాళ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకకు పవన్ కూతురు ఆద్యతో కలిసి హాజరయ్యారు. కాకినాడ పోలీస్ పరెడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తండ్రీ కూతుళ్లు సందడి చేశారు. అక్కడ ఆద్యతో పవన్ తీసుకున్న సెల్ఫీ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. జనసేన కేడర్, పవన్ అభిమానులు ఆ ఫోటోని చూసి తెగ మురిసిపోతున్నారు. దానికి నెట్టింట పెద్ద ఎత్తున షేర్లు, లైక్స్, కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి.

# గోవా వెళ్లాలనుకునే పర్యాటకులకు రైల్వేశాఖ గుడ్‌న్యూస్

## -సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామాకు (గోవా) నేరుగా కొత్త ఎక్స్‌ప్రెస్ రైలు

హైదరాబాద్ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లాలనుకునే పర్యాటకులకు రైల్వేశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. మరోవారం రోజుల్లో సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామాకు (గోవా) నేరుగా కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును అందుబాటులోకి తీసుకురానుంది. కాగా ఈ ట్రైన్ వారానికి రెండుసార్లు మాత్రమే ప్రయాణించనుంది. వీటి టిక్కెట్ ధరలను అధికారులు త్వరలో వెల్లడించనున్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతం గోవాకు వెళ్లాలనుకునే తెలుగువారికి దక్షిణ మధ్య రైల్వే తీపి కబురందించింది. హైదరాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేలా సికింద్రాబాద్ – వాస్కోడిగామా రైలు సర్వీసును వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటివరకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వీక్లీ సర్వీసు, కాచిగూడ నుంచి నాలుగు బోగీల (జనరల్, ఏసీ, స్లీపర్ కోచ్) సర్వీసు గుంతకల్ వద్ద గోవా రైలుతో అనుసంధానమై వెళ్లేవి. సికింద్రాబాద్ – గోవా మధ్య రైళ్లన్నీ 100 ఆక్యుపెన్సీ తో వెళ్లడం, చాలా మంది ప్రయాణికులు సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మార్చిలో లేఖ రాశారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ప్రకటన, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రైల్వేశాఖ ఈ ప్రతిపాదనను పక్కన పెట్టింది. మళ్లీ కేంద్రంలో మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ప్రాజెక్టు విషయాన్ని ఇటీవల రైల్వే శాఖ మంత్రిని కలిసిన సందర్భంగా కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. దీనిపై అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.

# అన్నా క్యాంటీన్లకు పునర్జీవం...చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం

**-ఏకం కాలంలో వంద క్యాంటీన్లు ప్రారంభం**
**-గుడివాడలో చంద్రబాబు శ్రీకారం**
**-క్యాంటీన్ లో స్వయంగా మీల్స్ వడ్డింపు**
**-పేదలతో కలసి భోజనం చేసిన సిఎం దంపతులు**

అమరావతి, ఆగష్టు 15 :ఎపిలో మళ్లీ అన్నా క్యాంటీన్ లు ప్రారంభమయ్యాయి.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎపిలోని వివిద నగర,పట్టణ, గ్రామీత ప్రాంతాలలో రం స్వయంగా ముఖ్యమంత్రి దంపతులు భోజనాన్ని క్యాంటీన్ కు వచ్చిన వారికి స్వయంగా వడ్డించారు. ఆపై చంద్రబాబు దంపతులు సైతం సైతం 10 రూపాయిలు చెల్లించి టోకెన్



వంద క్యాంటీన్ లను ఏకకాలంలో ప్రారంభించారు.. గుడివాడ మునిసిపల్ పార్క్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు , భువనేశ్వరి దంపతులు ఆన్నా క్యాంటీన్ కు ప్రారంభోత్సవం చేశారు. అనంత తీసుకుని మరీ అక్కడే భోజనం చేశారు. భోజనం చేస్తున్న సమయంలో చంద్రబాబు ప్రజలతో కాసేపు ముచ్చటించారు.

ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ అన్న క్యాంటీన్లలో రూ. 5కే అల్పాహారం, రూ. 5కే భోజనం అందిస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరం బతికేది జానెడు పొట్టకోసమేనని వ్యాఖ్యానించారు. కడుపు నిండా తిండి తినాలని కోరుకుంటామని తెలిపారు. ఆయన డొక్కా సీతమ్మ గురించి కూడా ప్రస్తావించారు. నాడు గోదావరి దాటి వచ్చిన వాళ్లకు డొక్కా సీతమ్మ తిండి పెట్టేదని, ఇప్పటికీ డొక్కా సీతమ్మను అన్నదానంలో మేటి మహిళగా గురు పెట్టుకున్నామని చంద్రబాబు వివరించారు.

ఎన్టీ రామారావు తొలిసారిగా ముఖ్యమంత్రి అయినప్పుడు తిరుపతిలో అన్నదానానికి శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తాము అన్న క్యాంటీన్లను తీసుకువస్తే, గత ప్రభుత్వం వాటిని రద్దు చేసిందని అన్నారు.

"రద్దు చేయవద్దు.. క్యాంటీన్లకు మీ పేరే పెట్టుకుని వాటిని కొనసాగించండి.. పేదలకు పట్టెడన్నం పెట్టండి అని ఆనాడు కోరాం. ఒకవేళ మీరు అన్నం పెట్టలేకపోయినా దాతలు వస్తారని చెప్పాం. కానీ గత ప్రభుత్వం అవేవీ పట్టించుకోలేదు. అన్న క్యాంటీన్ల ద్వారా రూ. 5కే భోజనం పెడుతుంటే అడ్డుకున్నారు. ఇక అలాంటి పరిస్థితి రాదు. సెప్టెంబరు నెలాఖరు నాటికి రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తాం. గిరిజన ప్రాంతాల్లోని అన్ని మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు తీసుకువస్తాం. పేదవాళ్లకు తిండిపెట్టడం మనందరి కనీస బాధ్యత. ఓ మంచి ఉద్దేశంతో తీసుకువచ్చిన ఈ కార్యక్రమం కోసం హరేకృష్ణ చారిటబుల్ ఫౌండేషన్ ముందుకు రావడం సంతోషదాయకం. స్వచ్ఛందంగా ముందుకొచ్చి అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇవ్వాలని పిలుపునిస్తున్నా. ఇది శాశ్వతంగంచే కార్యక్రమం కావాలని ఆకాంక్షిస్తున్నా ను. ఇటువంటి మంచి కార్యక్రమానికి ఖర్చుపెడితే భగవంతుడి ఆశీస్సులు లభిస్తాయి" అని చంద్రబాబు వివరించారు.

# ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 15 వరకు అమృత్ ఉద్యాన్

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :'అమృత్ ఉద్యాన్ సమ్మర్ యాన్యువల్స్ ఎడిషన్, 2024' ప్రారంభ కార్యక్రమం ఈ రోజున (ఆగస్టు 14, బుధవారం) జరిగింది. భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అమృత్ ఉద్యాన్ ను ప్రజల సందర్శనార్థం ఆగస్టు 16 నుంచి సెప్టెంబరు 15 వరకు ప్రతి రోజు ఉదయం 10 గంటలు మొదలుకొని సాయంత్రం 6 గంటల వరకు (సాయంత్రం 5 గంటల 15 నిమిషాలకు ఆఖరి ప్రవేశం ఉంటుంది) తెరచి ఉంచనున్నారు. సోమవారాలలో ఉద్యాన నిర్వహణను చేపట్టే దినం కావడంతో, ఆ రోజులలో ప్రవేశాలు ఉండబోవు.

ఆగస్టు 29న జాతీయ క్రీడల దినం సందర్భంగా అమృత్ ఉద్యాన్ ప్రవేశాలను క్రీడాకారులకు మాత్రమే ప్రత్యేకించనున్నారు; అదే విధంగా సెప్టెంబరు 5న టీచర్స్ డే కావడంతో, ఆ రోజున కేవలం ఉపాధ్యాయులకే ఈ ఉద్యానంలో ప్రవేశం ఉంటుంది.

ఉద్యానంలో ప్రవేశించాలంటే, సందర్శకుల నమోదు తప్పనిసరి. ఈ రిజిస్ట్రేషన్ ఉచితం. సందర్శకులు వారికి తగిన సమయాన్ని ఆన్ లైన్ మాధ్యమం ద్వారా రాష్ట్రపతి భవన్ వెబ్ సైట్ (https://visit.rashtrapatibhavan.gov.in/) లోకి వెళ్ళి, బుక్ చేసుకోవాలి. నేరుగా విచ్చేసే సందర్శకులు, గేట్ నంబర్ 35 కు బయట ఏర్పాటు చేసిన స్వయం సేవా కియోస్క్ లలో వారి పేరులను వారే నమోదు చేసుకోవచ్చు.

ఈ ఉద్యానంలోకి వెళ్లడానికి నార్త్ అవెన్యూ రోడ్ కు దగ్గరలో రాష్ట్రపతి భవన్ గేట్ నంబర్ 35 నుంచి అనుమతిస్తారు. ఉద్యానాన్ని చూడాలనుకొనే వారి సౌకర్యార్థం సెంట్రల్ సెక్రెటేరియట్ మెట్రో స్టేషన్ నుంచి గేట్ నంబర్ 35 వరకు ఉచిత షటిల్ బస్సు సర్వీసును కూడా అందుబాటులో ఉంచుతారు.

# డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి పవన్ కళ్యాణ్

కాకినాడ, ఆగష్టు 15 : 78వ స్వాతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారికంగా పాల్గొన్నారు. కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్ ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పవన్ కల్యాణ్ మొట్టమొదటి సారి డిప్యూటీ సీఎం హోదాలో జాతీయ జెండాను ఆవిష్కరించారు..

అనంతరం ఆయన మాట్లాడుతూ.. వేలాది మంది అమరుల త్యాగాల ద్వార వచ్చిన ఈ స్వాతంత్ర్యం వేడుకల వేళ తాము ఆనందించాల్సిన దానికంటే.. దేశ బాధ్యతను గుర్తు చేసుకునే రోజు అని.. ఇలాంటి బాధ్యతే తనను ఈ రోజు ఈ స్థానంలో నిలబెట్టిందని గుర్తు చేశారు. అలాగే కాకినాడ జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర్య యోదులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ గుర్తు చేశారు.

దీంతో పాటుగా కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, డొక్క సీతమ్మ గారి పేరు మీద మధ్యాహ్న భోజనం, ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల గురించి పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు.

రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకం తెచ్చిన ఎన్టీఆర్ గారి స్ఫూర్తితో? అన్న క్యాంటీన్లతో 5రూపాయలకే భోజనం పెట్టే పథకం ప్రారంభిస్తున్నామని వెల్లడించారు.

ప్రజా సంపదన దుర్వినియోగం చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టబోమని హెచ్చరించారు. గత ఐదేళ్లు లా అండ్ ఆర్డర్ క్షీంచింది,స్కూల్ కి వెళ్లిన సుగాలి ప్రీతి ఇంటికి రాలేదన్నారు. లా అండ్ ఆర్డర్ చాలా బలంగా ఉండాలి,ఎక్కడ రాజీ పడకూడదని కోరారు.



సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టి విచ్చలవిడి గా మాట్లాడితే సీరియస్ గా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గత ప్రభుత్వం లో ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం అయిందన్నారు. శేషా చలం అడవులు లో కొట్టేసిన ఎర్ర చందనం కర్ణాటక లో అమ్ముకున్నారని ఫైర్ అయ్యారు.

# ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



మహబూబాబాద్, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో, పార్టీ కార్యాలయాలలో , అన్ని గ్రామాలలో , అమృత్ సరోవర్ లో భాగంగా ఇజిఎస్ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు చెరువుల వద్ద 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బోడెపూడి వేణుమాధవ్, ఎమ్మార్వో ఆఫీస్ లో తాసిల్దార్ మహేందర్,పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఉపేందర్, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈదురు ఐలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల త్యాగాల ఫలితం మనం అనుభవిస్తున్నామని ఆ రోజులను మనం నిత్యం స్మరించుకోవాలని అన్నారు. స్వతంత్ర వేడుకలలో అధికారులు,వివిధ పార్టీ నాయకులు,యువజన సంఘ సభ్యులు,విద్యార్థినీ విద్యార్థులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పడకేసిన పాలన

**-అధ్వాన్నంగా మారి పట్టణాల్లో పరిస్థితి : కెటిఆర్**

హైదరాబాద్ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్) పదేళ్లు వచ్చగా కళకళలాడిన పల్లెలు, ప్రగతిపథంలో దూసుకుపోయిన పట్టణాలు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంక్షోభంలో కొట్టుమిట్టాడటం ప్రభుత్వ అసమర్థత, పాలనా వైఫల్యాలకు నిలువెత్తు నిదర్శనమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.

కాంగ్రెస్ పాలనలో పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నా యని పేర్కొన్నారు.

ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసిందని, మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారిందని అన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలుతీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయిని అన్నారు. పాత పనులకు ఎనిమిది నెలలైనా బిల్లులు చెల్లించకపోవడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన తాజా మాజీ సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు

. పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణ అధ్వాన్నంగా మారడంతో పల్లెల్లో ప్రజల జీవనం దినదిన గండంలా మారిందని, దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగ్యూ, మలేరియా విజృంభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

# 'నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్'ను ప్రారంభించనున్న కేంద్ర మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంలో కర్షక వీరులను సన్మానించే రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కేంద్ర వ్యవసాయ-రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ దేశంలోని 1,000 మందికిపైగా రైతులు, వారి జీవిత భాగస్వాములకు ఆహ్వానం పంపింది. వీరంతా పిఎం-కిసాన్ సమ్మాన్ నిధి యోజన, పిఎం ఫసల్ బీమా యోజన వంటి కేంద్ర ప్రభుత్వ కీలక పథకాల లబ్ధిదారులు, 'ఎఫ్‌పిఒ'ల ప్రతినిధులు కావడం గమనార్హం.

ఈ ప్రత్యేక ఆహ్వానితులంతా 'పియుఎస్ఎ'లోని సుబ్రమణియం హాలులో ఆగస్టు 15న వ్యవసాయ-రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సమావేశం కానున్నారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ సహాయ మంత్రులు శ్రీ రామ్‌నాథ్ ఠాకూర్, శ్రీ భగీరథ్ చౌదరి కూడా పాల్గొంటారు. ఈ ప్రత్యేక సందర్భంలో నేషనల్ పెస్ట్ సర్వైలెన్స్ సిస్టమ్ (ఎన్‌పిఎస్ఎస్)ను శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రారంభిస్తారు. పంటలపై చీడపీడలను సకాలంలో, కచ్చితంగా గుర్తించి తగిన చర్యలు చేపట్టేలా సూచనలు-సలహాలు ఇవ్వడం ఈ డిజిటల్ కార్యక్రమ లక్ష్యం. ఇందుకోసం కృత్రిమ మేధ (ఎఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) వంటి అత్యాధునిక సాంకేతికతలను ఈ వ్యవస్థ ఉపయోగించుకుంటుంది. తదనుగుణంగా అందరికీ అనువైన మొబైల్ యాప్, వెబ్ పోర్టల్‌తో రైతులకు అందుబాటులో ఉంటుంది. ప్రత్యక్ష సమాచారం, అధునాతన విశ్లేషణల ద్వారా తెగుళ్ల గుర్తింపు, పర్యవేక్షణ, నిర్వహణలో ఇది కచ్చితత్వంతో తోడ్పాటునిస్తుంది.

ఈ వ్యవస్థ తెగుళ్లు, పంటలను ఆశించే చీడపీడలకు సత్వర పరిష్కారాలు సూచిస్తుంది కాబట్టి రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. దీనివల్ల పంట నష్టాలను తగ్గి, దిగుబడి మెరుగవుతుంది. తెగుళ్లపై సమగ్ర సమాచార సేకరణ, స్వయంచలిత సూచనలిచ్చే ఈ వ్యవస్థ రైతులకు క్రియాశీల విశ్లేషణతో సాధికారత కల్పిస్తుంది. అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో, పంటల రక్షణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో సహాయపడుతుంది.

దేశంలో వ్యవసాయ రంగం ఆధునికీకరణ, ఆహార భద్రతను మెరుగుపరచడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులకు మద్దతివ్వడంలో 'ఎన్‌పిఎస్ఎస్' ఆవిష్కరణ ముఖ్యమైన ముందడుగు కాగలదు. రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ పురోగమనం కోసం సాంకేతిక పరిజ్ఞాన సద్వినియోగంలో ప్రభుత్వ నిబద్ధతను ఈ కార్యక్రమం స్పష్టం చేస్తుంది.

శాస్త్రవేత్తలతో రైతులు ప్రత్యక్షంగా మాట్లాడేందుకు వీలుగా వారికొక గొప్ప అనుభవం కలిగించడం కోసం ప్రసిద్ధ 'పియుఎస్ఎ' ప్రాంగణంలో క్షేత్ర సందర్శనను 2024 ఆగస్టు 14న నిర్వహించారు.

రైతులను శాస్త్రవేత్తలతో మమేకం చేసే లక్ష్యంతో సాగిన ఈ కార్యక్రమంలో ఐఎఆర్ఐ-'పియుఎస్ఎ' లోని ప్రాంగణంలో గ్రీన్ హౌస్ ఆర్నమెంటల్ నర్సరీ, బిందు సేద్యం కింద కూరగాయల సాగు, పుట్టగొడుగుల యూనిట్, 'ఐఎఫ్ఎస్'-వర్షాధారిత వ్యవస్థ, పోషకాల నిర్వహణ ప్లాంట్, సాగు యంత్రాల వర్క్ షాప్, సజ్జల బ్లాక్, వరి బ్లాక్, కంపోస్టింగ్ యూనిట్ సహా మరెన్నో క్లస్టర్స్, బ్లాకుల గురించి శాస్త్రవేత్తలు రైతులకు నేరుగా వివరించారు.

వ్యవసాయ పద్ధతుల మెరుగుదల, అందుకు కావాల్సిన అత్యాధునిక సాంకేతికతలు, సుస్థిర విధానాలపై రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పించడంతోపాటు మెరుగైన ఆదాయ అవకాశాలను చేరువచేసే లక్ష్యంతో ఈ క్షేత్ర సందర్శన నిర్వహించారు.

# రాబోయే పారిశ్రామిక విప్లవం జీవ-ఆర్థిక చోదితం: కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :"రాబోయే పారిశ్రామిక విప్లవం జీవ-ఆర్థికరంగ చోదితంగా ఉంటుంది" అని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలోని జాతీయ మీడియా కేంద్రంవద్ద నిర్వహించిన 4వ ప్రపంచ బయో ఇండియా-2024 సదస్సు ఆరంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లోగడ 1990 నాటి పారిశ్రామిక విప్లవం 'ఐటీ' చోదితం కాగా, 21వ శతాబ్దంలో రాబోయేది జీవ-ఆర్థిక చోదిత విప్లవం కాగలదని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ- "స్టార్టప్ ఇండియా-స్టాండప్ ఇండియా" అంటూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ లోగడ పిలుపునివ్వడాన్ని కేంద్ర శాస్త్ర-సాంకేతిక మంత్రిత్వశాఖ, భూవిజ్ఞాన శాఖ, ప్రధాని కార్యాలయ, సిబ్బంది-ప్రజా ఫిర్యాదులు-పెన్షన్లు, అణుశక్తి-అంతరిక్ష శాఖల (స్వతంత్ర బాధ్యతగల) సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. ఆ పిలుపే దేశంలోని శాస్త్ర-సాంకేతిక రంగాలు, ఆవిష్కరణల సంబంధిత అంకుర సంస్థల్లో సరికొత్త విప్లవానికి నాంది పలికిందని పేర్కొన్నారు. వీటిలో అధికశాతం సాగర/అంతరిక్ష/జీవ-ఆర్థిక వ్యవస్థకు సంబంధించినవేనని చెప్పారు.

జీవ-సాంకేతిక శాస్త్ర విభాగం, దాని పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ 'బయో టెక్నాలజీ ఇండస్ట్రీ అసిస్టెన్స్ రీసెర్చ్ కౌన్సిల్ (బిఐఆర్ఎసి-బిరాక్) భారీ అంతర్జాతీయ కార్యక్రమం 'గ్లోబల్ బయో ఇండియా'. ఇది జాతీయ-అంతర్జాతీయ జీవ-సాంకేతిక రంగ భాగస్వాముల కోసం చేపట్టిన వ్యూహాత్మక కార్యక్రమం. అంతర్జాతీయంగా భారత జీవ-సాంకేతిక రంగ పురోగమనం లక్ష్యంగా ఈ కార్యక్రమం ఏర్పాటైంది.

న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్ 5వ మందిరం వేదికగా ఈ ఏడాది సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ దేశంలోనే అత్యంత భారీ కార్యక్రమంగా 'గ్లోబల్ బయో ఇండియా-2024' సదస్సును నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమం ద్వారా కేంద్రప్రభుత్వ విధానాల తోడ్పాటు, ప్రైవేట్ రంగంతో మిళితమైన నిరంతర మద్దతుతో ఇనుమడిస్తున్న భారత జీవ-ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను, వృద్ధి పథాన్ని ఆయా ఉన్నత స్థాయి వ్యాపార, సాంకేతిక ప్రతినిధుల బృందాలు తెలుసుకుంటాయి. జీవ-సాంకేతిక రంగానికి సంబంధించి 'మేక్ ఇన్ ఇండియా', 'స్టార్టప్ ఇండియా' జాతీయ కార్యక్రమాలకు 'గ్లోబల్ బయో ఇండియా' సదస్సు మరింత ఊతమిస్తుందని అంచనా.

జీవ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై కేంద్ర ప్రభుత్వ ప్రాధాన్యాన్ని శ్రీ జితేంద్ర సింగ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. తాత్కాలిక బడ్జెట్లో జీవ-ఆర్థిక, బయో-ఫౌండ్రీ అంశాలను పేర్కొనడాన్ని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల ఏడాది కాబట్టి, బడ్జెట్లలో సాధారణంగా వీటి ప్రస్తావన ఉండదని చెప్పారు. "రాజకీయ ఒత్తిళ్లు ఉన్నప్పటికీ జాతిని, ఆర్థిక రంగాన్ని శక్తిమంతం చేయడమే ప్రభుత్వ ప్రాధాన్యం" అని ఆయన స్పష్టం చేశారు.

జీవ-సాంకేతిక శాస్త్ర ప్రభావాన్ని నొక్కి చెబుతూ- భారత జీవ-ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 13 రెట్లు వృద్ధి చెందిందని డాక్టర్ సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు 2014లో 10 బిలియన్ అమెరికా డాలర్ల స్థాయి నుంచి 2024 నాటికి 130 బిలియన్లకుపైగా స్థాయికి జీవ-ఆర్థిక వ్యవస్థ వృద్ధి నమోదు చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో 2030 నాటికి 300 బిలియన్ డాలర్ల స్థాయికి చేరగలదని అంచనా వేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచ నవ్యావిష్కరణల సూచీలో (గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్)గల 132 ఆర్థిక వ్యవస్థలకుగాను 2015 నాటికి 81వ స్థానంలో ఉన్న భారత్ నేడు 40వ స్థానానికి దూసుకెళ్లిందని ఆయన వెల్లడించారు.

జీవ ఉత్పత్తుల తయారీపరంగా భారత్ ప్రపంచంలో 12వ స్థానంలో ఉండగా, ఆసియా పసిఫిక్ ప్రాంత స్థాయిలో 3వ స్థానంలో ఉండటాన్ని కేంద్ర శాస్త్ర-సాంకేతిక శాఖ సహాయ మంత్రి ప్రముఖంగా ప్రస్తావించార. నవ్యావిష్కరణల సంస్కృతిని ప్రోత్సహించడంలో, జీవ-సాంకేతికరంగ ప్రగతిలో భాగస్వామ్యంగల కంపెనీలకు మద్దతివ్వడంలో జీవ-సాంకేతిక విభాగం, 'బిరాక్' కృషిని ఆయన ప్రశంసించారు. జీవ-ఆర్థిక వ్యవస్థతోపాటు సంబంధిత సంస్థల్లో గణనీయమై వృద్ధి నమోదు కావడాన్ని మంత్రి గుర్తుచేశారు. మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారం దిశగా ప్రభుత్వ, ప్రభుత్వేతర రంగాల మధ్య సహకారానికి తరుణం ఇదేననే వాస్తవాన్ని ఈ పరిణామం స్పష్టం చేస్తున్నదని పేర్కొన్నారు.

కోవిడ్-19 మహమ్మారి నాటి సంగతులను గుర్తుచేస్తూ- ఈ మహమ్మారి అశేష ప్రజానీకాన్ని సంక్షోభంలోకి నెట్టిందని డాక్టర్ సింగ్ గుర్తుచేశారు. అదే సమయంలో జీవ-సాంకేతిక శాస్త్ర ప్రాధాన్యాన్ని స్పష్టం చేసిందని పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి రాకముందు తాను పార్లమెంటులో ప్రవేశపెట్టిన 'అనుసంధాన్ ఎన్ఆర్ఎఫ్' బిల్లు ఆమోదం పొందడాన్ని గుర్తుచేశారు. దీనివల్ల శాస్త్ర-సాంకేతిక, నవ్యావిష్కరణల రంగంలో అభివృద్ధి వేగం పుంజుకుంటుందని అంచనా వేశామన్నారు. దీనికి అనుగుణంగా ప్రైవేట్ రంగ భాగస్వామ్యంతోపాటు పెట్టుబడులు కూడా పెరిగాయని డాక్టర్ సింగ్ వివరించారు. ఈ విధంగా విజ్ఞానం, ఆర్థిక వనరుల సమ్మేళనంతో అత్యధిక లబ్ధి చేకూరుతుందని చెప్పారు. అంకుర సంస్థలకు ప్రోత్సాహం కోసం ప్రారంభించిన సంపోషణ వ్యవస్థ 'బయో-నెస్ట్' ఈ ఆర్థిక సంవత్సరం చివరికల్లా 120కిపైగా సంస్థలకు మద్దతునిస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు.

శాకాహార విభాగంలో ఆదరణ పొందుతున్న కొత్త శాస్త్ర-సాంకేతిక ఉత్పత్తులను ఈ సందర్భంగా మంత్రి ఉదాహరించారు. తద్వారా జీవ-సాంకేతిక రంగంలో అందుబాటులోకి రాగల గణనీయ ఉపాధి, వ్యాపార అవకాశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. అంతేకాకుండా ఔషధ, ఆహార తయారీ, వ్యవసాయ, వ్యాపార రంగాలపై జీవ-సాంకేతిక రంగం విశేష ప్రభావం చూపగలదని ఆయన వివరించారు.

పరిశ్రమల సత్వర అనుసంధానం ప్రాధాన్యాన్ని నొక్కిచెబుతూ- ప్రైవేట్ రంగ భాగస్వామ్యంపై అపోహలను ఇకనైనా విడనాడాలని డాక్టర్ జితేంద్ర సింగ్ హితవు పలికారు.

జీవ-సాంకేతిక విభాగం కార్యదర్శి డాక్టర్ రాజేష్ గోఖలే మాట్లాడుతూ- ఈ రంగంలోని కంపెనీల మూల విలువ గత పదేళ్లలో రూ. 75 వేల కోట్లకు చేరిందని పేర్కొన్నారు. జీవ-సాంకేతిక రంగం నవోదయ రంగాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన నేపథ్యంలో ప్రస్తుతం 28 వేలకుపైగా ప్రతిపాదనలపై కార్యాచరణను ముందుకు తీసుకెళ్లే దిశగా మూల్యాంకనం చేపట్టినట్లు తెలిపారు.

# ఐక్యమత్యంగా ముందుకు సాగుదాం- ఎంపీ పురంధేశ్వరి పిలుపు

విజయవాడ, ఆగష్టు 15 : దేశ ప్రజలంతా ఐక్యమత్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి.. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఇవాళ జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆమె.. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.. ఈ కార్యక్రమంలో వివిధ మోర్చాల రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏపీ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. మనకంటే ముందు తరం వాళ్లు ఎన్నో త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చారు.. ఐకమత్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.. ఆనాడు 40కోట్ల మంది దేశ ప్రజలు ఈ స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యం అయ్యారు.. ఇప్పుడు మన దేశ జనాభా 144 కోట్లు ఉన్నారు.. మన దేశ ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు.

# యమునా వరద మైదానాల్లో సుస్థిర భూగర్భ జలాల అభివృద్ధి ద్వారా నీటి సరఫరా పెంపు

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :2031 నాటికి ఫరీదాబాద్ స్మార్ట్ సిటీకి నీటి సరఫరాలో అవసరాన్ని తీర్చడానికి కేంద్ర భూగర్భ జల బోర్డు, ఫరీదాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్ఎండిఎ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యమునా వరద మైదానాల్లో భూగర్భ జల వనరుల సుస్థిర అభివృద్ధి ద్వారా నగరానికి నీటి సరఫరాను పెంచే దిశగా ఇది ఒక ముఖ్యమైన అడుగుగా చెప్పవచ్చు.

యమునా వరద మైదానాల్లో భూగర్భజలాల సామర్థ్యాన్ని, నాణ్యతను అంచనా వేయడానికి సమగ్ర అధ్యయనం ఈ అవగాహన ఒప్పందం పరిధిలో ఉంది.


ఈ అధ్యయనంలో భాగంగా విస్తృతమైన భూగర్భజల నిర్వహణ ప్రణాళికను రూపొందిస్తారు. ఇది ఫరీదాబాద్ జిల్లాలో నిర్దేశిత అధ్యయన ప్రాంతంలో కృత్రిమ రీఛార్జ్, భూగర్భ జల వనరులను మరింత అభివృద్ధి చేయడానికి వ్యూహాలను పరిశోధిస్తారు. ఈ అవగాహన ఒప్పందం 31 మార్చి 2025 వరకు చెల్లుబాటు అవుతుంది. అప్పటి వరకు అధ్యయనం పూర్తవుతుందని భావిస్తున్నారు.

నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సీఆర్) పరిధిలో వేగంగా విస్తరిస్తున్న నగరం ఫరీదాబాద్. ప్రస్తుతం ఇక్కడ నీటి అవసరాల కోసం భూగర్భ జలాలపై ఆధారపడు తున్నారు. ఫరీదాబాద్ జిల్లాలోని యమునా నది వరద మైదానాల వెంట ఉన్న రాన్నీ వెల్స్ నుండి సరఫరాలో గణనీయమైన భాగం లభిస్తుంది. నగరం అభివృద్ధి, పెరుగుతున్న నీటి అవసరాల దృష్ట్యా, 2031 నాటికి తగినంత నీటి సరఫరాను నిర్ధారించడానికి అదనపు భూగర్భజల వనరులను అన్వేషించి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

ఈ అధ్యయన ఫలితాలు ఫరీదాబాద్ స్మార్ట్ సిటీ కార్యక్రమాల విజయానికి దోహదం చేయడమే కాకుండా నగరం దీర్ఘకాలిక నీటి అవసరాలను తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ సహకార ప్రయత్నం పట్టణ ప్రణాళిక, నీటి వనరుల నిర్వహణలో ముందుచూపు వ్యూహాల ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావిస్తాయి. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో నగరం ప్రతిఘాతుక స్థితిలో ఉండేలా చూస్తుంది.

శాస్త్రీయ పద్ధతిలో జల వనరుల నిర్వహణ, సుస్థిర పట్టణాభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వ బలమైన నిబద్ధతను ఇది చాటుతుంది. అలాగే సహకార సమాఖ్యను పెంపొందించడానికి ప్రభుత్వ అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది.

# స్టార్టప్ హబ్‌గా అభివృద్ధి చేద్దాం- చంద్రబాబు



అమరావతి, ఆగష్టు 15 :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్ గా తీర్చిదిద్దాల్సి ఉందని, ఆదిశగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

నేడు వివిధ ఐటి కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనపరుస్తున్న నేపథ్యంలో ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయ్నతాలు చేయాలన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్-కమ్యునికేషన్స్, ఆర్టీజీఎస్ విభాగాలపై బుధవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు.

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ, ఇతర ఎడ్యుకేషన్ సంస్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధానాలను అనుసరిస్తున్న స్టార్టప్ లను గుర్తించి వాటిని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ, టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఆదేశించారు.

పౌరులకు అవసరమైన వివిధ రకాల సేవలను అందించేందుకు యాప్ అందుబాటులోకి తెచ్చేలా రూపకల్పన చేయాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన సేవలను అందిస్తోందని చెప్పారు. పౌరులకు సంబంధించి పలు రకాల సేవలందించడంలో లాజికల్ కన్క్లూజన్ కు రావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

ఎన్ఆర్ఎం ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్సు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు, రిలయెన్సు సంస్థ ఆర్టిఫీషియల్-డేటా సెంటర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ, ఏ ఘటన జరిగినా గుర్తించి సకాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు.

రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ అండ్ ఆర్టీజీఎస్ శాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ?రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఐటి-ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధికి తీసుకోవాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు.

ఈసమావేశంలో సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆఫ్రికాలోని 13 దేశాల్లో విస్తరిస్తున్న ఎంపాక్స్

-గతేడాదితో పోలిస్తే మరణాలు 19శాతం ఎక్కువగా
-ఇప్పటి వరకు 14వేలకుపైగా కేసులు నమోదు
-మొత్తం ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య524 మంది
-హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ, ఆగష్టు 15: : ఆఫ్రికాలోని 13 దేశాల్లో ఎంపాక్స్ విస్తరిస్తున్నది. ఇందులో 96శాతానికిపైగా కేసులో కేవలం కాంగోలో మాత్రమే గుర్తించారు. మరో వైపు కొత్తగా వెలుగులోకి వచ్చిన వేరియంట్.. మరింత వ్యాప్తి చెందుతున్నది. దాంతో మరణాల రేటు సుమారు 3-4శాతం ఉంటున్నది. ఆ క్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించింది. గత రెండేళ్లలో ఎంపాక్స్‌ను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించడం ఇది రెండోసారి. కాంగోలో ఎంపాక్స్ రోజురోజుకు విస్తరిస్తున్నది. దాంతో పాటు చుట్టుపక్కల ఉన్న దేశాలకు సైతం అంటువ్యాధి సోకుతున్నది. ఎంపాక్స్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందని ప్రకటించింది. ఆఫ్రికాఖండంలో ఈ వైరస్‌కు వ్యాక్సిన్ పరిమిత సంఖ్యలో ఉండడం మరింత ఆందోళన కలిగిస్తున్నది. ఈ వారంలో ప్రారంభంలో ఆఫ్రికా సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ కంట్రోల్ ప్రకారం.. ఎంపాక్స్‌తో 500 మంది వరకు ప్రాణాలు కోల్పోయారు. దాంతో ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తూ.. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు అంతర్జాతీయ సహాయం కోసం పిలుపునిచ్చింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ వైరస్ ఉధృతిపై ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపాక్స్‌పై అందరూ ఆఫ్రికాతో పాటు ఇతర ప్రాంతాల్లోనే విస్తరించే ప్రమాదం ఉందన్నారు. వివిధ దేశాల్లో అనేక రకాలుగా ఎంపాక్స్ వ్యాప్తి చెందుతుందన్నారు. అయితే, ఈ ఏడాది 13 దేశాల్లో ఎంపాక్స్ వైరస్ సోకినట్లు ఆఫ్రికా సీడీసీ వెల్లడించింది. మొత్తం కేసులు, మరణాల్లో 96శాతానికిపైగా కాంగోలోనే ఉన్నాయి. గతేడాదితో పోలిస్తే కేసులు 160శాతం, మరణాలు 19శాతం ఎక్కువగా ఉండడం మరింత ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటి వరకు 14వేలకుపైగా కేసులు నమోదయ్యాయి. మొత్తం 524 మంది ప్రాణాలు కోల్పోయారు. కాంగోలో 70శాతం కేసులు 15 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లల్లోనే ఉన్నాయని.. 85శాతం మరణాల్లో వారే ఉన్నారని ఆఫ్రికా సీడీసీ పేర్కొంది. దక్షిణాఫ్రికా అంటువ్యాధుల నిపుణుడు సలీం అబ్దుల్ కరీమ్ మాట్లాడుతూ తాము ఆఫ్రికా చుట్టుపక్కల ఉన్న పొరుగుదేశాలకు సైతం ఎంపాక్స్ ముప్పు ఉందన్నారు. కాంగోలో వ్యాపిస్తున్న ఎంపాక్స్ కొత్త వేరియంట్‌తో మరనాలు రేటు దాదాపు 3-4శాతం ఉందని చెప్పారు. 2022లో ఎంపాక్స్ 70 కంటే ఎక్కువ దేశాలను ప్రభావితం చేసిన విషయం తెలిసిందే. కాంగో ఎంపాక్స్ రెస్పాన్స్ కమిటీ కోఆర్డినేటర్ క్రిస్ కాసిటా ఒసాకో మాట్లాడుతూ.. నాలుగు మిలియన్ డోసుల ఎంపాక్స్ వ్యాక్సిన్ కావాలని కాంగో అధికారులు కోరారని.. ఇందులో ఎక్కువగా 18 సంవత్సరాలలోపు పిల్లలకు వినియోగించనున్నట్లు తెలిపారు. అమెరికా, జపాన్ దేశాలు వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు

## 16,17 లలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉపరాష్ట్రపతి పర్యటన

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ ధన్‌ఖడ్ ఆగస్టు 16,17 తేదీల్లో తెలంగాణలోని హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో పర్యటించనున్నారు. శ్రీ ధన్‌ఖడ్ ఆగస్టు 16న హైదరాబాద్‌లోని కన్హా శాంతి వనాన్ని సందర్శిస్తారు. ఆగష్టు 17న శ్రీ ధన్‌ఖడ్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో అక్షర విద్యాలయ క్యాంపస్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, స్వర్ణ భారత్ ట్రస్ట్, ముప్పవరపు ఫౌండేషన్‌లను సందర్శిస్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని వెంకటాచలంలోని స్వర్ణ భారత్ ట్రస్ట్ 23వ వార్షికోత్సవ వేడుకలో శ్రీ ధన్‌ఖడ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారు.

## నానమ్మ - తాతల జ్ఞాపకార్థంగా పిల్లలకు సన్మానం.

మహబూబాబాద్, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండలంలోని బొమ్మకల్ గ్రామంలో ఎరసాని లక్ష్మీనరసమ్మ,సోమయ్య జ్ఞాపకార్థం తన మనవడు ఎరసాని రామ్మూర్తి యాదవ్ బొమ్మకల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యలో ప్రతిభా చూపిన పిల్లలకు ఫస్ట్ వచ్చిన వారికి రూపాయలు 3016/- సెకండ్ వచ్చిన వారికి 2016/- , థర్డ్ వచ్చిన వారికి 1016/- లతో పాటు సీల్డ్‌లను అందించి పిల్లలను సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీను,శేఖర్, మాజీ వార్డ్ నెంబర్స్ అనిల్, వంద్య, యాకూబ్, ప్రవీణ్,భరత్,అఖిల్,రాకేష్,ఆశ వర్కర్స్ ,సీఏలు,పూర్వ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# అభివృద్ధి ఫలాలు అందరికీ అందించడమే మా లక్ష్యం-చంద్రబాబు



విజయవాడ, ఆగష్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన వేడుకల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి సీఎం గౌరవ వందనం స్వీకరించారు.

అంతకు ముందు చంద్రబాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని చంద్రబాబు ఆకాంక్షించారు.

"78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు నా శుభాకాంక్షలు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితం మనం ఈనాడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. వివిధ జాతులు, మతాలు, కులాలు కలిసి ఏకతాటిపై నడిచే అద్భుత దేశం మనది. ఎప్పటికప్పుడు నూతన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ ప్రగతిపథంలో సాగుతున్న మన దేశం ప్రపంచానికే ఆదర్శం.

అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుంటూ, తాడితపీడిత ప్రజలకు అండగా నిలుస్తూ, బలహీనులకు ధైర్యాన్నిస్తూ ముందుకు సాగాలనేది పెద్దలు మనకు నేర్పిన పాఠం. అందుకు అనుగుణంగానే మనం అడుగులు వేస్తున్నాం. అభివృద్ధి ఫలాలను అందరికి అందించే బృహత్ బాధ్యతతో ముందుకు సాగుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షిస్తూ, ఈ స్వాతంత్ర్య దినోత్సవం జనజీవితాలకు కొత్త వెలుగులు పంచాలని మనసారా కోరుకుంటున్నాను" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని



అమరావతి, ఆగష్టు 15 :78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రంగశాయిపేట సబ్ స్టేషన్ వద్ద ఉన్న వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ స్థలంలో జరిగిన జాతీయ జెండా ఆవిష్కరణలో తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్, మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భాగంగా స్వాతంత్ర సమరయోధులకు నివాళు లర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు.

ఈసందర్భంగా నరేందర్ మాట్లాడతూ? దేశం, రాష్ట్రం ఉన్నతంగా ఎదగడంలో అందరం భాగస్వాములవుదామని పేర్కొన్నారు. కుల, మత, ప్రాంత, లింగ వర్ణ బేధాలు లేకుండా కలిసికట్టుగా ముందుకు సాగుతామని, స్వరాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్ నమక్షంలో 10సంవత్సరాలు చాలా ఘనంగా జరుపుకున్నామన్నారు.

అదేవిధంగా రాష్ట్ర, వరంగల్ తూర్పు ప్రజలందరికీ మరొకసారి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు నరేందర్.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా శమిమ్ మాసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, టి.రమేష్ బాబు, కుందారపు రాజేందర్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇంచార్జు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో తొలి దేశీయ డెంగ్యూ టీకా 'డెంగీఆల్' 3వ దశ ఔషధ ప్రయోగాలకు 'ఐసిఎంఆర్'.. పనాసియా బయోటెక్ శ్రీకారం

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :భారత వైద్య పరిశోధన మండలి (ఐసిఎంఆర్), పనాసియా బయోటెక్ సంయుక్తంగా డెంగ్యూ టీకా కోసం 3వ దశ ఔషధ ప్రయోగాలు (క్లినికల్ ట్రయల్స్) ప్రారంభించాయి. పనాసియా బయోటెక్ రూపొందించిన స్వదేశీ టెట్రావాలెంట్ డెంగ్యూ టీకా 'డెంగీఆల్' సామర్థ్యాన్ని ఈ ప్రయోగాల ద్వారా అంచనా వేస్తారు. ఇందులో భాగంగా రోహ్‌తక్‌లోని పండిట్ భగవత్ దయాళ్ శర్మ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (పిజీఐఎంఎస్ )లో ప్రయోగాల్లో పాలుపంచుకుంటున్న తొలి వ్యక్తికి టీకా వేశారు.

ఈ మైలురాయిని చేరడంపై కేంద్ర ఆరోగ్య-కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ జె.పి.నడ్డా మాట్లాడుతూ- "తొలి స్వదేశీ డెంగ్యూ టీకా దిశగా 3వ దశ ప్రయోగం ప్రారంభం కావడం డెంగ్యూపై భారత్ పోరాటంలో కీలక పురోగతిని సూచిస్తుంది. ఇది డెంగ్యూ విజృంభణ నుంచి పౌరులను రక్షించే దిశగా ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. టీకా పరిశోధన-అభివృద్ధిలో భారత్ సామర్థ్యాన్ని నొక్కిచెబుతుంది. 'ఐసిఎంఆర్' పనాసియా బయోటెక్ భాగస్వామ్యంతో ప్రజారోగ్యం, శ్రేయస్సుకు భరోసా లభించడమేగాక ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆత్మనిర్భర్ భారత్ దార్శనికత బలోపేతంవైపు ముందడుగు పడింది" అన్నారు.

దేశంలో ప్రస్తుతం డెంగ్యూకు యాంటీవైరల్ చికిత్స లేదా లైసెన్స్ పొందిన టీకా ఏదీ లేదు. ఈ వైరస్ సంబంధిత నాలుగు జన్యురకాలపై గణనీయ సామర్థ్యం సాధించాల్సిన దృష్ట్యా ప్రభావశీల టీకా రూపకల్పన సంక్లిష్టమే. అంతేగాక మన దేశంలో నాలుగు రకాల డెంగ్యూ వైరస్ అనేక ప్రాంతాల్లో విడివిడిగా లేదా ఉమ్మడిగా వ్యాపిస్తాయి.

అమెరికాలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ రూపొందించిన 'టెట్రావాలెంట్' డెంగ్యూ నమూనా టీకా (స్ట్రెయిన్ టివి003/టివి005) ప్రపంచవ్యాప్తంగా ప్రీక్లినికల్, క్లినికల్ ప్రయోగాల్లో ఆశావహ ఫలితాలిచ్చింది. ఈ నమూనాను అందుకున్న మూడు భారతీయ కంపెనీల్లో ఒకటైన పనాసియా బయోటెక్ టీకా రూపకల్పనలో అత్యంత వేగంగా ముందంజ వేసింది. తదనుగుణంగా పూర్తి స్థాయి టీకా అభివృద్ధి ప్రక్రియకు పేటెంట్ పొందిన నేపథ్యంలో ఈ నమూనాలను విస్తృతంగా పరీక్షించింది. ఇందులో భాగంగా భారతీయ టీకా రూపకల్పనలో మొదటి, రెండో దశ ప్రయోగాలను 2018-19లలో పూర్తిచేయగా, ఆశావహ ఫలితాలు వచ్చాయి.

దేశంలోని 18 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లోని 19 ప్రదేశాల్లో 'ఐసిఎంఆర్' సహకారంతో పనాసియా బయోటెక్ 3వ దశ ప్రయోగ పరీక్షలు నిర్వహించనుంది. పూర్తి ఆరోగ్యవంతులైన 10,335 మంది వయోజనులు ఈ టీకాపై పరీక్షలో పాలుపంచుకుంటున్నారు. దీనికి ప్రాథమికంగా 'ఐసిఎంఆర్' నిధులు సమకూరుస్తుండగా, పనాసియా బయోటెక్ పాక్షిక మద్దతుతో ఈ పరీక్షలు రెండేళ్ల పాటు కొనసాగుతాయి. అత్యంత క్లిష్టమైన ప్రజారోగ్య సవాళ్లలో డెంగ్యూ ఒకటి. కాబట్టి, స్వదేశీ టీకావైపు ఇది కీలక ముందడుగు కావడమేగాక ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా నిబద్ధతకు నిదర్శనం కాగలదు.

భారత్‌లో డెంగ్యూ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్య. ప్రపంచంలో ఈ కేసులు అత్యధికంగా నమోదయ్యే తొలి 30 దేశాలలో ఒకటిగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం- అన్ని దేశాల్లోనూ రెండు దశాబ్దాలుగా డెంగ్యూ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ మేరకు 2023 చివరి నాటికి 129కిపైగా దేశాలు ఈ వైరస్ వ్యాప్తిని నివేదించాయి. ఇక భారత్‌లో 75 నుంచి 80 శాతం అసాంక్రమిక వ్యాధులే అయినప్పటికీ, ఈడిస్ దోమ కాటుకు గురైన వ్యక్తులు సంక్రమణకు కారకులు కావచ్చు. ఈ వైరస్ సోకిన లక్షణాలు వైద్యపరంగా స్పష్టంగా కనిపించే 20-25 శాతం కేసులలో ఆస్పత్రి పాలుగావడంతోపాటు మరణం సంభవించే ముప్పు పిల్లల్లో ఎక్కువగా ఉంటుంది. ఈ వైరస్ సోకిన వయోజనులలో డెంగ్యూ హెమరేజిక్ ఫీవర్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ వంటి తీవ్ర అనారోగ్య పరిస్థితి ఏర్పడుతుంది. డెంగ్యూ వైరస్‌లోని నాలుగు రకాలలో ఏదో ఒకటి సోకిన వ్యక్తులు దాన్నుంచి బయటపడినా ఆ చికిత్సతో మిగిలిన రకాల నుంచి రక్షణ లభించే అవకాశాలు స్వల్పం. కాబట్టి, మళ్లీ అదే వ్యాధి సోకే ముప్పుంటుంది.

# ఆహార పరిశ్రమలో సింథటిక్ తలతన్య పదార్థాలకు సురక్షిత అతిసూక్ష్మ జీవ ప్రత్యామ్నాయం

న్యూఢిల్లీ, ఆగష్టు 15: :ఆహార తయారీ పరిశ్రమలో వినియోగించే సింథటిక్ తలతన్య (సర్ఫాక్టంట్) పదార్థాలకు ఆరోగ్యకర ప్రత్యామ్నాయంగా వ్యవసాయ-పారిశ్రామిక వ్యర్థాల్లోని హరిత పొరల నుంచి తక్కువ ఖర్చుతో అతిసూక్ష్మ జీవ (మైక్రోబియల్) తలతన్య పదార్థాలను ఉత్పత్తి చేయవచ్చు.

'సర్ఫాక్టంట్' అంటే- చమురు-నీరు, నీరు-నూనె, నూనె-వాయువు కలిసిపోకుండా చేసే అణువులు. ఈ పదార్థాలను ఆహార తయారీ పరిశ్రమలో రాపిడి తగ్గించేవి (లూబ్రికెంట్)గా, పిండిలోని కొవ్వును జారుడుగా చేసే ఫోమర్ (నురగ తెప్పించేది)గా, పదార్థాల నిల్వకాలం పెంచేవిగా, తేమను నిలిపేవిగా వినియోగిస్తారు. అయితే ఈ ప్రక్రియలలో సింథటిక్ పదార్థ సమ్మేళనాలు, ఎమల్సిఫయర్ల వినియోగం మితిమీరుతోంది. దీనివల్ల మానవ శరీరంలోని సూక్ష్మజీవ సమూహంలో అసమతౌల్యం ఏర్పడి, ఉదర సంబంధ రుగ్మతలకు దారితీస్తుంది. అంతేకాకుండా పేగులలో సూక్ష్మజీవ వ్యాప్తిని నియంత్రించే పొర దెబ్బతిని మంచి సూక్ష్మజీవ సమూహం క్షీణతకు కారణమవుతాయి. కాబట్టి, వీటికి ప్రత్యామ్నాయం ఎంతయినా అవసరం.

ఈ నేపథ్యంలో వివిధ సూక్ష్మజీవ మూలాల నుంచి సేకరించే బయో-సర్ఫాక్టంట్లు అధిక జారుడుతనం, కరిగిపోయే గుణం, నురగ తెప్పించే లక్షణం, పీల్చుకునే శక్తి తదితర భౌతిక లక్షణాలు కలిగి ఉంటాయి. అలాగే ఆమ్లత్వం, ఉష్ణోగ్రత, లవణీయత పరంగా విస్తృత శ్రేణిలో చాలా స్థిరంగా ఉంటాయి. అందువల్ల ఆహార తయారీలో వినియోగానికి అనువైనవి. అంతేగాక పర్యావరణ హిత జీవాణువులు కాబట్టి విష ప్రభావాలు ఉండవుగనుక అవి మానవ వినియోగానికి సురక్షితమైనవిగా పరిగణిస్తారు.

ఈ నేపథ్యంలో గువహటిలోని 'ఐఎఎస్ఎస్‌టి' డైరెక్టర్ ప్రొఫెసర్ ఆశిష్ కె.ముఖర్జీ, ప్రొఫెసర్ ఎం.ఆర్.ఖాన్, అనుశ్రీ రాయ్ నేతృత్వంలోని పరిశోధక బృందం ఆహార పరిశ్రమలలో బయో-సర్ఫాక్టంట్ల వినియోగాన్ని సునిశితంగా విశ్లేషించడంతోపాటు భారీ వాణిజ్యీకరణకుగల సవాళ్లను కూడా ఎత్తిచూపారు. ఆహార తయారీ పరిశ్రమలలో బేకరీలు, సలాడ్ డ్రెస్సింగ్ వంటివాటిలోపాటు చేపలలో రోగనిరోధక శక్తి పెంచే కూరగాయల నుంచి భార లోహాల తొలగింపు దిశగా కూడా బయో-సర్ఫాక్టంట్లను ఉపయోగించవచ్చు.

ఇది వ్యాధికారక సూక్ష్మజీవుల నుంచి రక్షణలో ప్రభావశీలం కాగలదు. అలాగే ఆహార ఉత్పత్తులు త్వరగా చెడిపోకుండా సహజ యాంటీ-ఆక్సిడెంట్‌గా వీటిని వాడవచ్చు. ఈ పరిశోధన ఫలితాలను 'జర్నల్ ఫర్ ఫుడ్ కంట్రోల్' (ఎల్సీవర్)లో ప్రచురించారు.

వ్యవసాయం-పారిశ్రామిక వ్యర్థాల్లోని హరిత పొరల నుంచి తక్కువ ఖర్చుతో బయో-సర్ఫాక్టంట్ల ఉత్పత్తితోపాటు 'జన్యు ఇంజనీరింగ్, రీకాంబినెంట్ డిఎన్ఎ' సాంకేతికతలు, నానో-టెక్నాలజీ వినియోగం ద్వారా దిగుబడుల మెరుగుదలకుగల అవకాశాలను ఈ అధ్యయనం అన్వేషించింది. ఆహారంలో బయో-సర్ఫాక్టంట్ల వినియోగానుమతి విధివిధానాల రూపకల్పనకు వీలుగా ఇతర ఆహార పోషకాలతో జోడిస్తే కలిగే విష ప్రభావాలపై లోతైన అధ్యయనంతోపాటు అంచనా మోతాదు, సమ్మేళనల ప్రభావం గురించి కూడా ఈ పరిశోధనాధ్యయనం సూచనలు చేసింది. ఈ నేపథ్యంలో బయో-సర్ఫాక్టంట్ల ఉత్పత్తి పెంపు, మార్కెట్ విస్తరణ దిశగా పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకుంటూ భద్రతపై అంచనాలతో, తక్కువ వ్యయంతో అత్యాధునిక సాంకేతికతల రూపకల్పనపై పరిశోధకులు దృష్టి పెట్టాల్సి ఉంది.

# ఉత్తమ అవార్డు గ్రహీత బోడేపూడి వేణుమాధవ్



మహబూబాబాద్, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో ఎంపీడీవో గా ఉత్తమ సేవలు అందించినందుకు గాను ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్, కలెక్టర్ చేతుల మీదుగా పెద్దవంగర ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డు తీసుకోవడంలో మీ అందరి కృషి ఉన్నదని పంచాయతీ కార్యదర్శులను,ఇజిసి సిబ్బందిని, ఆఫీస్ స్టాఫ్ ను అభినందించారు.

# బాచుపల్లి ఆక్రమణలపై నేడు "హైడ్రా" పంజా...



హైదరాబాద్, ఆగష్టు 15 :నగరంలో అక్రమ నిర్మాణాలపై ఐపిఎస్ అధికారి ఎవి రంగనాథ్ సారథ్యంలోని హైడ్రా(హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) కొరడా ఝుళిపిస్తోంది. తాజాగా నేడు తన పంజాను బాచుపల్లిపై విసిరింది. . హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాలలో బాచుపల్లి ఎర్రకుంట పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలను నేలమట్టం చేస్తున్నారు. ఉదయం నుంచి కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

కాగా, నగరంలో ఆక్రమణలకు సంబంధించి ప్రజల నుంచి పెద్ద సంఖ్యలో హైడ్రాకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో నగర శివారులో చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులపై హైడ్రా అధికారులు దృష్టి సారించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం, దేవందర్‌నగర్‌లలో హైడ్రా ఆధ్వర్యంలో గతవారం అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన సంగతి తెలిసిందే. 329, 342 సర్వే నెంబర్ల లోని ప్రభుత్వ భూముల్లో వెలిసిన సుమారు 51 అక్రమ నిర్మాణాలను తొలగించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపడితే, చెరువు కబ్జాలకు పాల్పడితే ఊరుకోమని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

ఇక అమీన్ పూర్ , బీరంగూడ చెరువుల కబ్జాలపై ఆయన దృష్టి సారించారు.. ఇప్పటికే అమీన్ పూర్‌లో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఆయన చెరువు ఆక్రమణదారుల భరతం పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఈ వారంలో గాని, పై వారంలోగాని ఈ ప్రాంతంలోని అక్రమణలు తొలగించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.


# దేశానికే తలమానికం తెలంగాణ.. గుత్తా సుఖేందర్ రెడ్డి



నల్గొండ, ఆగష్టు 15 :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో శరవేగంతో అభివృద్ధి చెందుతూ దేశంలోనే తలమానికంగా ఉంటున్నదని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. బుధవారం 78వ భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం మాట్లాడుతూ? ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వం ప్రకటించిన అభయహస్త, ఆరు గ్యారంటీల పథకాలకు అమలు చేస్తూ ఆదర్శనంగా నిలుస్తుందన్నారు. అన్ని రంగాల్లో యాదాద్రి జిల్లాను అగ్రగామిగా నిలపాలని, మహనీయుల స్ఫూర్తితో కలసి కట్టుగా పనిచేసి, అంకితమై శ్రమిస్తూ సర్వతోముఖభివృద్ధికి పాటుపడాలన్నారు. ఆయా శాఖల శకటాలను ప్రదర్శించారు. ఆయా పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఉత్తమ అవార్డు గ్రహీతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జెండా ఆవిష్కరించగా, భువనగిరిలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న), కలెక్టర్ హనుమంతు కె జెండగే, డీసీపీ రాజేష్ చంద్ర,అదనపు కలెక్టర్లు బెన్ షాలోమ్, గంగాధర్, మున్సిపల్ చైర్మెన్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆయా శాఖల స్టాల్స్ ను పరిశీలించారు.

# 'మెగాస్టార్' తో 'హైడ్రా' బాస్ భేటీ



హైదరాబాద్, ఆగష్టు 15 : రక్తదానం ప్రాణదానంతో సమానమని నమ్మడమే కాక, అనేక సందర్భాల్లో ప్రజల్లో అవగాహన కల్పించిన మెగాస్టార్ చిరంజీవిని ఆదర్శంగా తీసుకొని యువత, ముందుకు సాగాలని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) టాస్క్ ఫోర్స్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిరంజీవి బ్లడ్ అండ్ ఐ బ్యాంక్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రంగనాథ్, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, మెగాస్టార్ చిరంజీవితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించి, కుటుంబ విషయాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగర ఇమేజ్ పెంచేందుకు, రాష్ట్ర ప్రభుత్వం ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించాలని రంగనాథ్ ను చిరంజీవి ఆకాంక్షించారు.

# సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



హైదరాబాద్, ఆగష్టు 15 :రంగారెడ్డి జిల్లా ముంచింతల్ లోని సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు స్వామివారి ఆధ్వర్యములో నడుస్తున్నటువంటి నేత్ర విద్యాలయం వేద పాఠశాల జిమ్స్ మెడికల్ కాలేజ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు నేత్ర విద్యాలయ వేద పాఠశాల విద్యార్థులు చేసిన ఔఅఅ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి నేపాల్ కృష్ణమాచార్య స్వామి వారు ముఖ్యఅతిథిగా విచ్చేసి జండా వందనం చేశారు వారితో పాటు ముఖ్యఅతిథిగా జిమ్స్ మెడికల్ కాలేజ్ డైరెక్టర్ నవీన్ మరియు సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రంలో ప్రెసిడెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న రమేష్ గుప్తా నేత్ర ప్రిన్సిపాల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ పెద్దలు పాల్గొన్నారు.

# మేడిగడ్డ బరాజ్‌కు తగ్గిన వరద.. గోదావరికి ఇన్‌ఫ్లో 1,40,310 క్యూసెక్కులు

మహదేవపూర్/కాళేశ్వరం, ఆగస్టు 15 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబట్‌పల్లిలోని మేడిగడ్డ బరాజ్‌కు గోదావరి వరద ప్రవాహం తగ్గుతోంది. కొద్ది రోజులుగా వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వరదలు తగ్గాయి. బుధవారం బరాజ్‌కు ఇన్‌ఫ్లో 2,21,410 క్యూసెక్కులు కాగా, గురువారం 1,40,310 క్యూసెక్కులకు తగ్గింది. బరాజ్‌లోని అన్ని గేట్లు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రస్తుత వరద ప్రవాహం రివర్ బెడ్ నుంచి 90.60 మీటర్ల ఎత్తులో ఉంది. వరద తీవ్రత మరింత తగ్గే అవకాశం ఉందని భారీ నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు.

### కాళేశ్వరం వద్ద తగ్గిన గోదావరి

మహదేవపూర్ మండలం కాళేశ్వరం పుష్కరఘాట్ వద్ద గోదావరికి ఇన్‌ఫ్లో 1.40 లక్షల క్యూసెక్కులు ఉంది. ఇక్కడ 6.20 మీటర్ల ఎత్తులో నది ప్రవహిస్తున్నది. వర్షాలు తగ్గడంతో ఎగువ మహారాష్ట్ర నుంచి వరదలు తగ్గాయని అధికారులు తెలిపారు. మరోవైపు అన్నారం బరాజ్‌కు 2,600 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉంది. మానేరు వాగుతోపాటు చిన్నచిన్న కాల్వల ద్వారా వరదలొస్తున్నాయి. అయితే వచ్చిన నీటిని 66 గేట్ల ద్వారా దిగువకు వదులుతున్నారు.

# కేసీఆర్ పార్టీ పెట్టిన ఫస్ట్ డే నుంచే నాశనం కావాలని కోరుకున్నారు.. కానీ వాళ్లే పోయారు : కేటీఆర్



హైదరాబాద్, ఆగష్టు 15 : బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం వార్తలపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నిజంగా లోపాయికారీ ఒప్పందం ఉంటే మా ఇంటి ఆడబిడ్డ జైలులో ఉంటుందా.. అని ప్రశ్నించారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు అయినా జైలులో ఉన్నాడా.. మరి ఎవరికి లోపాయికారీ ఒప్పం దం ఉందని నిలదీశారు. ఇంకో 24 ఏండ్లు.. అవసరమైతే ఇంకో 50 ఏండ్లు పార్టీ ఉండేలా బ్రహ్మాండంగా తయారు చేసుకుందామని సూచిం చారు. కేసీఆర్ పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి నాశనం కావాలని చాలామంది కోరుకున్నారని.. కానీ వాళ్లే పోయారని.. మనం మాత్రం మంచిగనే ఉన్నామని వ్యాఖ్యానిం చారు.

'కవిత జైల్లో ఉన్నారు.. నేను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పైగా ఆమెకు అన్నను.. మరి నేను వెళ్లి ఢిల్లీలో లాయర్లను కలవద్దా.. ఏం జరుగుతుందో నాలుగు రోజులు ఉండి విచారించొద్దా.. ఆ పని మీద నేను వెళ్తే.. వీళ్లు బీజేపోళ్ల కాళ్లు మొక్కిండు. చీకట్లో బేరాలు చేసుకున్నాడని ప్రచారం చేస్తున్నారు.

మాకేం కర్మ.. కవిత అరెస్టయి 150 రోజులు అవుతుంది.. నిజంగా చీకట్లో ఒప్పందం చేసుకుని ఉంటే.. మా ఇంటి ఆడబిడ్డ జైలులో ఉంటుండేనా..' అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు అయినా జైలులో ఉన్నాడా అని అడిగారు. మరి ఎవరికి లోపాయికారీ ఒప్పందం ఉందని ప్రశ్నించారు.

ప్రజల్లో లీనమై పనిచేద్దామని బీఆర్ఎస్ నాయకులకు కేటీఆర్ సూచించారు. ఇంకో 24 ఏండ్లు.. అవసరమైతే ఇంకో 50 ఏండ్లు ఉండేలా పార్టీని బ్రహ్మాండంగా తయారుచేసుకుందామని అన్నారు.

### ప్రతిపక్షంలో ఉన్నా సరే వాళ్ల రుణం తీర్చుకోవాలి

మనం మాయమైపోవాలని కోరుకునేటోళ్లు చాలామంది ఉన్నారని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి.. ఈ పార్టీ ఉండొద్దని కోరుకున్నోళ్లు చాలామంది అనుకున్నారని తెలిపారు. మనం పోవాలని కోరుకున్నోళ్లు, మన పార్టీ నాశనం కావాలని అనుకునోళ్లు.. పోయింల్రు తప్ప మనం మాత్రం మంచిగనే ఉన్నామని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చినంక రెండు ఎన్నికల్లో మనల్నే గెలిపించారని తెలిపారు. పదేళ్లు మనకు అవకాశం ఇచ్చారు కాబట్టి వాళ్లకు రుణపడాలి ఉండాలన్నారు. వాళ్ల రుణం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం ప్రతిపక్షంలో ఉన్నా సరే ప్రజల తరఫున కొట్లాడుతూనే ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే వీపు చింతపండు అయితది అన్నట్టుగా వాళ్లను చైతన్యం చేసి నడిపించాలని అన్నారు.

### త్వరలోనే బీఆర్ఎస్ నాయకులతో కేసీఆర్ భేటీ

తొందరలోనే పార్టీ కూడా కార్యక్రమాలు ఇస్తుందని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ కూడా నియోజకవర్గాల వారీగా అందరినీ కలుస్తానని చెప్పారని అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నాయకులనే ఫస్ట్ కేసీఆర్ దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. త్వరలోనే ఉప ఎన్నిక వచ్చేది ఉందని.. యుద్ధానికి సన్నద్ధం కావాలని సూచించారు.

# కార్మికులకు కుడా రాజకీయ రిజర్వేషన్స్ పెట్టాలి

## -రాష్ట్ర దళిత సోషల్ వర్కర్స్ సంఘం అధ్యక్షులు దళిత రాజు డిమాండ్



హైదరాబాద్ ఆగస్ట్ 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ ): మధురానగర్ లోని రాష్ట్ర దళిత సోషల్ వర్కర్స్ సంఘం రాష్ట్ర కార్యాలయం లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈ దళిత రాజు జాతీయ జండాను ఎగురవేసారు.

అనతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం సిద్దించి 78 సంవత్సరాలు గ డ ు స ్త న ్న ప ్ప టి కి దళితులూ, కార్మికులు, కర్షకుల బ్రతుకులు ఎక్కడవేసిన గొంగడి అక్కడిలాగే ఉన్నాయని, రెక్కడితేగాని డొక్కాడని జీవితాలను వెల్లదేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఎస్సి ఎస్టి రేజర్వేషన్లమాదిరిగా కార్మికులకు కుడా రాజకీయ రిజర్వేషన్స్ పెట్టాలని రాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. అలాంటప్పుడే అట్టడుగు వర్గాలకు సముచిత నయం జరుగగలదన్నారు. ఈ కార్యక్రమం లో డీజీ ఏబ్రేడ్(ఇంగ్లేష్) కమిటీ పిఎస్ మల్లారెడ్డి (యోగ బ్రహ్మ) నరసరాజు ఇస్లాం, శ్యామ్, మాల మహానాడు కాశమ్మ, ఎస్పీ అధ్యక్షురాలు జి టి అచ్చి మరియు ముంతాజ్ బేగం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

తిరుపతి, ఆగష్టు 15 తిరుమల శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలు గురువారం నుంచి శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారిని పవిత్ర మండపంలోని యాగశాలకు తీసుకువచ్చి హోమాలు తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సంపంగి ప్రాకారంలో వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధ ద్రవ్యాలతో విగ్రహాలకు అభిషేకం చేశారు. వేద పండితులు పంచసూక్తాలను పఠించారు. ఆ తర్వాత మొదటిరోజు పవిత్ర ప్రతిష్ట , మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు విశేష సమర్పణ చేశారు. పవిత్రోత్సవాల కారణంగా ఆలయం లో తిరుప్పావడ, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శంకర నారాయణ రచించిన 'భరత సీమ' ఆవిష్కరణ



హైదరాబాద్, ఆగష్టు 15 (నేటినిజం ప్రతినిధి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హాస్యబ్రహ్మ శంకర్ నారాయణ రచించిన భరత సీమ శతకాన్ని చైతన్య విద్యా నికేతన్ చైర్మన్ శివరాత్రి యాదగిరి ఆవిష్కరించారు. చైతన్య విద్యా నికేతన్ హైస్కూల్ మగ్దూం నగర్ జగద్గిరిగుట్టలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాస్యబ్రహ్మ, ప్రముఖ పాత్రికేయుడు శంకర్ నారాయణ, రచయిత విశ్వేశ్వరరావు హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో నాఅఊ సంస్థ వచ్చి అంధులు పాడిన పాటలను విద్యార్థులను, తల్లి దండ్రులను ఆకర్షించినాయి. కళ్ళు లేకుండా పాటలు పాడి అందరినీ ఆకర్షించినారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ట్రస్మా అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, ప్రిన్సిపాల్ శివరాత్రి సాయి తేజ, డైరెక్టర్లు శివరాత్రి మంగాదేవి, డా.శివరాత్రి శృతివిద్య, శివరాత్రి నిఖిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో మువ్వన్నెల రెపరెపలు



ఖమ్మం, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆనందోత్సవాల తో జరిగాయి. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు స్వాతంత్ర సమరయోధు ల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్, నృత్యాలు అందరినిఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

# హైదరాబాద్‌లో రూ. 8లక్షల విలువైన గంజాయి అయిల్ పట్టివేత

హైదరాబాద్, ఆగష్టు 15 నిన్న మొన్నటి వరకు గంజాయి, డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న అక్రమార్కులు మరో అడుగు ముందుకు వేసి గంజాయి, పూలు, ఫలాల నుంచి తయారుచేసిన అతి విలువైన వీడ్ అయిల్‌ను సరఫరాకు తెరలేపారు.

తాజాగా గంజాయి అయిల్‌ను అరకు నుంచి హైదారాబాద్‌కు తరలిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు గురువారం తెల్లవారు జామున నిర్వహించిన దాడిలో రూ. 8 లక్షల విలువ చేసే గంజాయి అయిల్‌ను నాంపల్లిలో పట్టుకున్నారు.

నిందితుల వద్ద నుంచి రెండు బైకులను స్వాధీనం చేసుకున్నారు. కూకట్‌పల్లికి చెందిన జయచందర్, నిజాంపేట్‌కు చెందిన మంగపేట రాజేష్ కుమార్, కుత్బుల్లాపూర్ ప్రాంతానికి చెందిన కట్ల చింటును అరెస్టు చేశారు.

కాగా, చాకచక్యంగా గంజాయి అయిల్‌ను పట్టుకున్న ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ కమిషనర్ ఇ.శ్రీధర్, ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి అభినందించారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి మండలంలో రైతు వేదిక, ప్రైమరీ స్కూల్, పండితాపురం అంబేద్కర్ సెంటర్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్రం రాకముందు దాదాపు 100 ఏళ్ల ముందు నుంచే ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు జరిగాయని ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేసి అమరులయ్యారని రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని వెళ్ళగొట్టి మనకు స్వేచ్ఛను ప్రసాదించారని వారి త్యాగ ఫలితంగా నేడు స్వేచ్ఛను అనుభవిస్తున్నామని ప్రతి ఒక్క భారతీయుడు వారిని గుర్తు చేసుకుని స్మరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. బ్రిటిష్ వారు వెళ్లిపోయాక కూడా ఇంకా వారి చట్టాలు అమలు కావడం మన దురదృష్టం అని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు ఎగ్గొట్టిన వారిని నల్లధనం విదేశాలలో దాచిన వారిని, రాజ లాంచనాలతో పాలకులు గౌరవిస్తున్నారని ఎన్నికలప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం రైతే రాజు అని, రైతుల కోసం తాత్కాలిక ప్రయోజనాల కల్పిస్తారని కానీ శాశ్వతంగా ఏ విధంగా చూసినా రైతు నలిగిపోతూ అవస్థ పడుతున్నాడని రైతును పట్టించుకునే నాథుడే లేదని, రాజ్యాంగంలో కొన్ని లోపాలను సరి చేయాలని రాజకీయ పార్టీలు ఒత్తిడి తెస్తున్నాయని కానీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఫలాలను క్రింది స్థాయి మనిషికి పూర్తిస్థాయిలో అందడం లేదని, ఇన్ని సంవత్సరాలు స్వాతంత్రం వచ్చినప్పటికీ దేశంలో ఆకలి, పేదరికం, కుల వివక్ష, లింగ వివక్ష, అసమానత్వం ఇంకా అలాగే ఉన్నాయని, ఇవన్నీ నిర్మూలించబడి మంచి రోజులు వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లుగా ఉంటుందని మనకంటే వెనక స్వాతంత్రం తెచ్చుకున్న దేశాలు ఎన్నో విధాలుగా ఆర్థికంగా బలపడిపోయాయని, మన దగ్గర రాజకీయ కుట్రల వల్ల అభివృద్ధి చెందలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ బానోత్ నరసింహనాయక్, శీలం పుల్లయ్య, ఎల్ హెచ్ పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, మంద రవి, మోదుగు రాము, దేరంగుల తిరపయ్య, రాయల నాగ శంకర్, బానోత్ లక్ష్మ, గుండ్ల వెంకన్న, శీలపాక ఉపేందర్, విద్యార్థులు, ఉపాధ్యాయు లు, మహిళా సంఘాల నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.


## గుమ్మడి గోపాలకృష్ణ ఫౌండేషన్

### ఆహ్వానం



'గానగంధర్వ' కళారత్న శ్రీ గుమ్మడి గోపాలకృష్ణ ఆధునిక టెక్నాలజీతో రికార్డింగ్ చేసిన

"శ్రీరామాంజనేయ యుద్ధం"

పద్యనాటకం యుద్ధ సన్నివేశంలో గానం చేసిన

శ్రీరామ పాత్ర పద్యాలు

**GUMMADI GOPALAKRISHNA YOUTUBE CHANNEL**
**ఆవిష్కరణ కార్యక్రమం**

ముఖ్యఅతిథి
డా॥ కె.వి.రమణాచారి, ఐ.ఏ.ఎస్.(రి.)
తెలంగాణ ప్రభుత్వ మాజీ సలహాదారులు

విశిష్ఠ అతిథి
డా॥ కృష్ణయ్య
సిఇఓ, బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్

ఆత్మీయ అతిథులు
శ్రీ కిన్నెర రఘురాం, ప్రముఖ కవి, కిన్నెర సంస్థ నిర్వాహకులు
డా॥ మహమ్మద్ రఫీ, జర్నలిస్ట్, 'కళ' పత్రిక అధినేత
శ్రీ లంక లక్ష్మీనారాయణ, అధ్యక్షులు, యువకళా వాహిని

సౌజన్యదాత
డా॥ పి.వి.రమణ మూర్తి
కళ హాస్పిటల్స్ అధినేత, విశాఖపట్నం

తేది : 17-08-2024, శనివారం, ఉ॥ 10.00 గం॥లకు
వేదిక : డా॥ కె.వి.రమణ గారి క్యాంపు కార్యాలయం, నఫీజ్ రెసిడెన్సీ, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్

నిర్వహణ
వి.సతీష్ బాబు
జిజికె.ఫౌండేషన్

Gummadi Gopalakrishna
YouTube Channel లో
వీక్షించగలరు


# ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా పాలన సాగుతోంది

## –రైతు రుణమాఫీ జరిగితే జీర్ణించుకోలేక పోతున్నప్రతిపక్షాలు
## –పార్టీలు మారడం సహజం..
## – కేసీఆర్ ఆద్వర్యం లో ఫామ్ హౌస్, పాలన సాగింది
## – టిపిసిసివర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.

హైదరాబాద్ ఆగష్టు 15 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు రేవంత్ నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ప్రజా పాలన అందిస్తున్నదని టిపిసిసివర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి.అన్నారు.గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ గడిచిన పదేండ్ల పాలనలో ప్రజల మధ్య కెసీఆర్ లేడు...అందుకే జనాలు కేసీఆర్ ను ఒడగొట్టి కాంగ్రెస్ ను గెలిపించారన్నారు.మా సీఎం, మంత్రులు ఎప్పటికీ సెక్రటేరియట్ లో అందుబాటులో ఉంటున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తున్నారు.బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో చాలా లోపాలు జరిగాయి.

.వాటిని మా మంత్రులు సరిచేస్తున్నారు.. రైతులకు 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అయ్యింది..టెక్నికల్ కారణంగా కొంత మందికి రుణమాఫీ కాలేదు వాళ్లకు కూడా రుణమాఫీ అవుతుంది.ప్రతిపక్షాలు రైతులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు.పదేండ్లు అధికారం లో ఉండి ఇప్పుడు అధికారం పోయే సరికి పిచ్చి పిచ్చిగా బిఆర్ఎస్ వాళ్ళు మాట్లాడుతున్నారు.. ఉపఎన్నిక గురించి ఎందుకు మాట్లాడుతున్నారు..ఇప్పుడు ఉప ఎన్నిక అవసరం ఏముంది.పార్లమెంట్ ఎన్నికల్లో జనాలు మీకు ఒక్క సీటు కూడా ఇవ్వలేదు.మెదక్ సొంత జిల్లా అనుకుంటారు కదా.. ట్రబుల్ షూటర్ హరీష్ రావు మెదక్ ఎంపీ ఎందుకు గెలవలేదు.మెదక్ పార్లమెంట్ స్థానం లో మూడో స్థానం కు బిఆర్ఎస్ పడిపోయింది...పనులు అవుతాయని లోకల్ బాడి లీడర్లు మా కాంగ్రెస్ పార్టీ లోకి వస్తున్నారు.కాంగ్రెస్ ఎమ్మెల్యేలను మీరు కూడా బిఆర్ఎస్ లో జాయిన్ చేసుకున్నారు కదా..ఇది కొత్తేమీ కాదు కదా అప్పుడు మీరు జాయిన్ చేసుకున్నారు ఇప్పుడు బిఆర్ఎస్ వాళ్ళు మా పార్టీలోకి వస్తున్నారు.కెసీఆర్ పాలనలో ప్రజా పాలన సాగిందా.. ఫామ్ హౌస్,ప్రగతి భవన్ నుండి పాలన సాగింది.మీరు ప్రతిపక్షంకు వచ్చారు కాబట్టి ఇప్పుడు ఉప ఎన్నిక ప్రస్తావన తెస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉంటే ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తుంది.కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షం లో ఉంటే ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తుంది..ప్రజలు మాకు ఇచ్చిన అవకాశం ను ప్రజల కోసం వినియోగిస్తాముప్రజలు మాకు నాలుగేండ్ల నాలుగు నెలలు సమయం ఇచ్చింది.మా ప్రభుత్వం సలహాలు సూచనలు చేయండి తీసుకుంటాము..మేము చేస్తున్న పనిని మీరు చేయడం లేదని పదే పదె సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం చేయకండి.రైతు రుణమాఫీ జరిగితే మీరు జీర్ణించుకోలేక పోతున్నారా..మీది గల్లి పార్టీ మాది జాతీయ పార్టీ..గల్లి పార్టీ జాతీయ పార్టీని ప్రశ్నించవచ్చు.రాష్ట్ర విభజన కోసం కెసీఆర్ డిల్లి కి ఎందుకు వెళ్ళారు...రాష్ట్ర విభజన కోసం కెసీఆర్ డిల్లి కి ఎందుకు వెళ్ళారు..ప్రజలకు మేము మంచి చేస్తున్నామని మా నేతలకు చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి డిల్లీకి వెళుతున్నారు తప్పు ఏముంది..

# నారా లోకేష్ పాల్గొన్న వేడుకల్లో డ్రోన్ కలకలం.. పోలీసుల అదుపులో యువతి

అమరావతి, ఆగష్టు 15 :ఏపీలోని గుంటూరు జిల్లాలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో డ్రోన్ కలకలం సృష్టించింది. ఏపీ సీఎం కుమారుడు, మంత్రి నారా లోకేష్ పాల్గొన్న వేడుకల్లో అనుమతి లేకుండా డ్రోన్‌ను వినియోగించిన యువతిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

గుంటూరుపోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో గురువారం ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో డ్రోన్ సంచరించడాన్ని గమనించిన పోలీసులు వెంటనే అప్రమత్తమై డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.



డ్రోన్‌ను ఎగురవేయడాన్ని సెక్యూరిటీ బ్రీచ్ కింద తీసుకున్న అధికారులు డ్రోన్‌ను ఎగురవేసిన యువతిని గమనించి ఆమెను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరేడ్‌ను రికార్డు చేసేందుకు డ్రోన్ ఎగురవేసినట్టు యువతి వివరించినా, అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేయడంపై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## రాగంపేటలో వినూత్నంగా వ్యవసాయ క్షేత్రంలో
# స్వతంత్ర దినోత్సవ వేడుకలు
### -సైనికులను, రైతులను సన్మానించిన కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి



కరీంనగర్, ఆగష్టు 15 : (నేటి నిజం ప్రతినిధి) చొప్పదండి మండలం రాగం పేట లో వ్యవసాయ క్షేత్రంలో రైతులు సైనికులు సైనికుల కుటుంబ సభ్యులతో కలిసి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను వినూత్నంగా జరిపారు. ఈ సందర్భం గా ఆయన గోపు రామిరెడ్డి దీటి చుక్కయ్య, గుజ్జుల నారాయణ రెడ్డి, రాజిరెడ్డి, కాస రాజయ్య అనే రైతులను, కోస్ట్ గార్డ్ నావికుడు నీలి సంపత్ ను, సైన్యంలో పనిచేస్తున్న జవాన్ల కుటుంబ సభ్యులు రాచకొండ మల్లేశం యాంసాని మల్లేశం లను శాలువా లతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో కష్టనష్టాలు కూర్చి దేశానికి అన్నం పెడుతున్న రైతన్నను సన్మానించడం, అదేవిధంగా దేశ సరిహద్దుల్లో ప్రాణాలను లెక్క చేయకుండా దేశాన్ని కాపాడుతున్న సైనికులను, వారి కుటుంబ సభ్యులను సన్మానించడం గర్వకారణంగా ఉందన్నారు. చొప్పదండి మండలం రాగం పేటకు చెందిన అనేక మంది యువకులు సైన్యంలో జమ్మూ -కాశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్ లో, రాజస్థాన్లో , కోస్ట్ గార్డ్ లో వివిధ పోలీస్ దళాలలో పనిచేస్తూ తమ గ్రామ గౌరవాన్ని ఇనుమడింప చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ గోపు మల్లారెడ్డి, మాజీ వార్డు సభ్యులుగోపు జితేందర్ రెడ్డి, రాగంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొమ్మరవేణి భూమయ్యగోపు దామోదర్ రెడ్డి, ఎరుకల తిరుపతి గౌడ్, దండే వెంకటేష్, బొమ్మర వేణి రవి, శ్రీనివాస్, సంతోష్, బీరం తిరుపతిరెడ్డి ఎర్రం మల్లారెడ్డి వరికోలు శంకర్, గుజ్జుల అనంతరెడ్డి, గోపు జనార్దన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, వెంకటరెడ్డి, చిందం భూమయ్య లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి వలసవాద పుత్రుడు.. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ఎద్దేవా

హైదరాబాద్, ఆగష్టు 15తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని అనుకున్న చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతుండటం ముమ్మాటికి తెలంగాణ అస్తిత్వంపై దాడి చేయడమేనని ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మండిపడ్డారు. అధిష్ఠానం మెప్పు కోసమే సీఎం రేవంత్ రెడ్డి సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనుకుంటున్నాడని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ సోయి లేదని.. ఆయన వలసవాద పుత్రుడు అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దేవీప్రసాద్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

ఒకవైపు స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు జరుపుకుంటుంటే, ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ స్వాభిమానం మీద దాడి చేస్తోందని దేశపతి శ్రీనివాస్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ సోయి లేదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ రైఫిల్ పట్టుకుని బయలుదేరాడని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జై తెలంగాణ నినాదం మసకబారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జై తెలంగాణ స్థానంలో జై సోనియా, జై కాంగ్రెస్ నినాదాలు తెచ్చారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ అధికార చిహ్నంలోని చార్మినార్, కాకతీయ తోరణాలను రాచరిక చిహ్నాలుగా హేళన చేశాదని అన్నారు. మరోసారి తెలంగాణ స్వాభిమానాన్ని దెబ్బతీసేందుకు తెలంగాణ సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలనుకున్న చోట రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతుండటం ముమ్మాటికి మన అస్తిత్వంపై చేస్తున్న దాడి అని దేశపతి శ్రీనివాస్ విమర్శించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భరతమాత ఓ ప్రేరణగా ఉంటే, తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ తల్లి ప్రేరణ అని గుర్తు చేశారు. అనేక చర్చల తర్వాతే తెలంగాణ తల్లి విగ్రహం రూపొందించడం జరిగిందని గుర్తు చేశారు.

రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కు నివాళిగా తెలంగాణ సచివాలయానికి ఆయన పేరు పెట్టామని దేశపతి శ్రీనివాస్ అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పడింది కనుక సచివాలయానికి ఆయన పేరు పెట్టామని వివరించారు. నిత్యం అమరుల స్ఫూర్తిగా పాలన జరగాలనే ఉద్దేశంతోనే సచివాలయం ఎదురుగా అమరజ్యోతి భవనం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. సచివాలయం, అమరజ్యోతి మధ్య ఉండాల్సింది తెలంగాణ తల్లి విగ్రహమే అని వ్యాఖ్యానించారు. సచివాలయంలో ఉండాల్సింది వ్యక్తుల విగ్రహం కాదు, తెలంగాణ తల్లి విగ్రహమని స్పష్టం చేశారు..

అధిష్ఠానం మెప్పు కోసం రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టాలనుకుంటున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై దేశపతి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని కోరుకుంటుంటే, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం పెడుతున్నారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహం కావాలా, రాహుల్ గాంధీ తండ్రి విగ్రహం కావాలా ప్రజలు తేల్చుకోవాలని తెలిపారు. కావాలంటే రాజీవ్ గాంధీ విగ్రహాలు బయట ఎన్నైనా పెట్టుకోవచ్చని.. సచివాలయం ఎదుట మాత్రం పెట్టకూడదని స్పష్టం చేశారు.

తెలంగాణ బిడ్డ అప్పటి సీఎం అంజయ్యను రాజీవ్ గాంధీ అవమానించారని దేశపతి శ్రీనివాస్ గుర్తు చేశారు. అంజయ్యకు జరిగిన అవమానం నుంచే ఒక పార్టీ పుట్టిందని అన్నారు. ఆ పార్టీలో నుంచి వచ్చిన వాడే రేవంత్ రెడ్డి అని తెలిపారు. అసలు రాజీవ్ గాంధీకి తెలంగాణతో ఏం సంబంధం? సోనియాకైనా తెలంగాణతో సంబంధం ఉందని ప్రశ్నించారు. రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టే ముందు తెలంగాణ మేధావులతో ఏమైనా చర్చలు జరిపారా అని నిలదీశారు. కనీసం కోదండరాం, హరగోపాల్, అందెశ్రీల అభిప్రాయాలను తెలుసుకోండని హితవు పలికారు. . వారు ముగ్గురు కూడా రాజీవ్ గాంధీ విగ్రహం అక్కడ వద్దని రేవంత్‌కు చెబితే మంచిదని అన్నారు. ఇప్పటికైనా రాజీవ్ గాంధీ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాలని సూచించారు.

## త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన చిందం నరసయ్య



కరీంనగర్, ఆగష్టు 15 : (నేటినిజం ప్రతినిధి) తిమ్మాపూర్ మండలం అలుగునూర్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం రోజు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు చిందం నరసయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆజాది కా అమృత్ మహోత్సవ్ 75 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రప్రథమంగా కాలనీలో జాతీయ జెండా గద్దెను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కాలనీ ప్రజలకు , భవిష్యత్ తరాలకు దేశభక్తిని పెంపొందించే విధంగా ప్రస్తుతం కాలనీలోని జెండా గద్దె విస్తరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న ఎందరో మహానుభావుల చిత్రాలను, విగ్రహాలను జెండా గద్దె చుట్టూ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గత మూడు సంవత్సరాలుగా కాలనీలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ అసోసియేషన్ బాధ్యులు సల్ల రాజయ్య, ఐతం వెంకన్న, సిరిపురం శ్రీనివాస్, సుధాకర్ రెడ్డి, రాజిరెడ్డి, మృత్యుంజయం ,బండి మొగిలి, కుమార్, సరాల ప్రవీణ్, చిందం అంజి, మహేష్, రాజీవ్ పటేల్, బొంతల కళ్యాణ్ చంద్ర, శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు తిరునగిరి చక్రధర స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఉప ఎన్నికలు తథ్యం.. బిఆర్ఎస్ విజయం ఖాయం..

హైదరాబాద్, ఆగష్టు 15 స్టేషన్ ఘన్‌పూర్‌లో బీఆర్ఎస్ తరపున రాజయ్య గెలవబోతున్నారు. అలాగే, తెలంగాణలో ఒకేసారి మూడు ఉప ఎన్నికలు వస్తాయి అంటూ కామెంట్స్ చేశారు. కాగా, స్టేషన్ ఘన్‌పూర్ తాజా మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీపీ మార్పాక రవి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

ఈ సందర్భంగా నేడు తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కేటీఆర్. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు పడటం ఖాయం. స్టేషన్ ఘన్‌పూర్‌లో ఉప ఎన్నిక వస్తుంది. ఈ ఉప ఎన్నికల్లో రాజయ్య విజయం సాధించబోతున్నారు.

కేసీఆర్ కూడా పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చెప్పారు. పార్టీ మారిన నేతలపై చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టుకు వెళ్ళాలని చూస్తున్నాం. మూడు ఉప ఎన్నికలు ఒకేసారి వచ్చేలా ఉన్నాయి. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు లపై కేసు హైకోర్టులో నడుస్తుంది.

ఇతర పార్టీల్లోకి వెళ్లిన మంచి నాయకులు మళ్ళీ తిరిగి వస్తున్నారు. 2014లో 63 సీట్లు, 2018లో 86 సీట్లు, మొన్న మనకు 39 సీట్లు వచ్చాయి. ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి, మోదీతో కలిసి లేని వాళ్ళకు ఒక్క సీటు కూడా రాలేదు. కేరళలో సీపీఎం గెలవలేదు.

తమిళనాడులో సీపీఎం మద్దతు తెలిపితే గెలిచింది. దేశం మొత్తం నిట్టనిలువునా చీలింది. ఏ కూటమిలో లేని వాళ్లు ఒక్క సీటు కూడా గెలవలేదు. మొన్న జరిగిన ఎన్నికల్లో మీరు మేము అందరం మోస పోయాం అని అన్నారు. కరెంట్ పోతే తొండలు, ఉడుతలు వద్దాయని ప్రకటన చేస్తున్నారు.

ఊసరవెల్లులు ఉన్న రాష్ట్రంలో తొండలు, ఉడుతలు రావటం కామన్. 30వేల ఉద్యోగాలు ఇచ్చామని సిగ్గు లేకుండా చెప్పుకుం టున్నారు రేవంత్ రెడ్డి. యువత ఇప్పు డిప్పుడే కాంగ్రెస్ వైఖరి చూస్తున్నారు. నిరుద్యోగులు తిరగబడుతున్నారు. రెండు లక్షల ఉద్యోగాలు కోసం ప్రశ్నిస్తున్నారు నిరుద్యోగులు.

మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైంది. . . జాబ్ క్యాలెండర్ కాదు.. మొన్న వాళ్ళు ఇచ్చింది జాబ్ లెస్ క్యాలెండర్. ఇప్పటి వరకు రైతుబంధు(రైతుభరోసా)కే దిక్కులేదు. రెండు లక్షల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని అన్నారు చేయలేదు.

రుణమాఫీ కాలేదు.. రాహుల్ గాంధీ సభకు రాలేదు. బోనస్ ఇస్తామని చెప్పాడు. సన్న వడ్లకే అని మళ్ళీ మాట మార్చాడు రేవంత్ రెడ్డి. సన్న వడ్లకు నువ్వు ఇచ్చేది ఏంది... ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని అన్నాడు. రేవంత్ రెడ్డికి బంగారం షాపు వాడు తెలుసో లేదో. బస్సుల్లో అల్లం వెల్లుల్లి ఒల్చితే తప్పా అని మంత్రి సీతక్క అంటున్నారు. మేము వద్దు అనలేదు కదా. మీ ఇష్టం వచ్చిన పని చేసుకోండి అని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

కేసీఆర్ ఉన్నప్పుడు బస్సుల్లో ఏనాడైనా ఆడబిడ్డలు కొట్టుకున్నారా?. కేసీఆర్‌ది కుటుంబ పాలన అంటున్నారు. రేవంత్ రెడ్డి అన్నదమ్ముల కుటుంబం కనిపించటం లేదా. ఎక్కడ చూసినా రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఫొటోలు కనిపిస్తున్నాయి అంటూ ఎద్దేవా చేశారు.త్వరలోనే పార్టీ కార్యకర్తలు, శ్రేణులకు శిక్షణ తరగతులు నిర్వహించుకుందాం. వెళ్లిన నేతల గురించి ఆలోచన వద్దు. ఎమ్మెల్సీ కవిత అన్నగా చెల్లెను కలిస్తే బీజేపీ వాళ్ళ కాళ్ళు మొక్కాడని చిల్లర మాటలు మాట్లాడుతున్నారు. మాకేం అవసరం. బీజేపీలో పార్టీని విలీనం చేసే ప్రసక్తే లేదు. ఇంకో 50ఏళ్లు పార్టీని బ్రహ్మాండంగా నడుపుకుంటాం. త్వరలోనే పార్టీ పదవులు కూడా ఇస్తాం. నియోజకవర్గాల వారీగా కేసీఆర్ కలుస్తారు. ముందు స్టేషన్ ఘన్‌పూర్ వాళ్లనే కలిపిస్తాం అంటూ కామెంట్స్ చేశారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఎంపికైన వేములవాడ విద్యార్థికి అభినందించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



రాజన్న సిరిసిల్ల, ఆగష్టు 15 :(నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ శిక్షణ పొందుతున్న ఉప్పుల పవన్ రాజ్ గురువారం ఢిల్లీ లో హోం శాఖ సహాయ మంత్రి అయిన బండి సంజయ్ ని కలవడం జరిగింది పవన్ రాజ్ కరాటే అసోసియేషన్ అఫ్ ఇండియా వారు నిర్వహించే జాతీయ స్థాయి పోటీలలో ఎన్నికకావడం విషయం తెలుసు కున్న బండి సంజయ్ పవన్ రాజ్ ను అభినందించారు మన ప్రాంతానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయి లో ఎన్నిక కావడం సంతోషం గా ఉంది అని పవన్ రాజ్ ను ప్రశంశించారు. ఈ పోటీల్లో విజేతగా నిలవాలని వేములవాడకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోచ్ ప్రసన్న ఉన్నారు.

## అందరూ అభివృద్ధి చెందినప్పుడే నిజమైన స్వాతంత్రం



ఖమ్మం, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందిన్నప్పు దే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు శాంతి నగర్ కళాశాల లెక్చరర్ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె ఎస్సీ,ఎస్టీ,బీసీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా మెజార్టీ ప్రజానీకానికి దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సిఐ పుల్లూరి నాగయ్య, ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ షేక్ నజీమా, ఎల్ హెచ్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ, అడ్వకేట్ ప్రమీల, ఆయా సంఘాల నాయకులు జాన్ బీ, స్పందన, జంగిపల్లి రవి, శ్రీనివాస్ నాయక్, వీరన్న నాయక్, మహేష్, నాగేశ్వరావు, రవీందర్ నాయక్, లక్ష్మి, నాగమణి, విక్రమ్, వెంకటనారాయణ, ప్రకాష్, మురళి, పృధ్వి, నెహ్రూ నాయక్, రమేష్ నాయక్, సతీష్, సంజీవరావు పాల్గొన్నారు.

## స్వతంత్ర ఫలాలు పేదలకు అందాలి
### – పెరుగుతున్న మతోన్మాదం దేశానికి ప్రమాదం
### – సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ



ఖమ్మం, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): ఖమ్మం 28 ఏళ్ల స్వతంత్ర భారతంలో అట్టడుగు వర్గాలకు స్వతంత్ర ఫలాలు అందలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగాలని దురదృష్టవశాత్తు అటువంటి పరిస్థితులు దేశంలో లేవని ఆయన తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గిరిప్రసాద్ భవన్లో జాతీయ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ...అట్టడుగు వర్గాల ప్రజలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారని దేశ సంపద పోగువడుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక అంతరాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని పాలకులు దీనిని గుర్తించడం లేదన్నారు. మతోన్మాదం పెరుగుతుందని ఉన్మాద చర్యలు ప్రజల మధ్య ఒక్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగు నర్సింహారావు, సీతామహాలక్ష్మి, శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎస్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, గాదె లక్ష్మినారాయణ, జిల్లా సమితి సభ్యులు సైదా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..



వరంగల్, ఆగష్టు 15 : జయశంకర్ జిల్లాలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ప్రత్యేక అధికారి హోదాలో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

ప్రజా పాలన అందిస్తున్న ప్రభుత్వం..

జాతీయ జెండాను ఆవిష్కరించిన ముఖ్య అతిథి పోదెం వీరయ్య

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అందిస్తుందని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు. జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య పాల్గొని స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేలతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు.

సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు. అదే విధంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సింగరేణిలో జీఎం హాబిబ్ హుస్సేన్ , జెన్ కో లో సీఈ సిద్దయ్య జాతీయ పతాకం ఆవిష్కరించారు.

## భారతదేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపే ప్రయత్నం
### - ముగ్గురు మంత్రుల నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు
### - స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బేబి స్వర్ణకుమారి,దయాకర్ రెడ్డి

ఖమ్మం, ఆగష్టు 15(నేటినిజం ప్రతినిధి): కాంగ్రెస్ హయంలో భారతదేశంలోని తెలంగాణను అగ్రగామిగా నిలిపే ప్రయత్నం జరుగుతోందని, ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు దక్కుతున్నా యని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యం అనంతరం మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధిని సాధించి అగ్రదేశాల స్థాయిన నిలిచిందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతోందని అన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

కరీంనగర్, ఆగష్టు 15 :స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళా కమిషన్ రాష్ట్ర చైర్ పర్సన్ నేరెళ్ల శారద జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాల అమలుకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రంలో ప్రజాపాలన నడుస్తుందని, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. పెద్దపెల్లి జిల్లాలో 43వేల మంది రైతులకు 273కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మరింత అభివృద్ధి జరుగుతుందని, సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేర్చే బాధ్యత అధికారులదేనన్నారు. వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ చేతన, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రేవతి రావుతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## హుష్‌పూర్’ ఉమెన్ సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులు ప్రారంభం

హైదరాబాద్, ఆగష్టు 15 :హీరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ చెన్నై ఆధ్వర్యంలో ‘హుష్‌పూర్’ బ్రాండ్ పేరుతో మొట్టమొదటి ప్రత్యేక మహిళల సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులను హైదరాబాద్‌లోని మోక్ష్ బాంక్వెట్స్, టివోలి గార్డెన్స్ లో హెరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకృష్ణన్, డైరెక్టర్ వెంకటేశన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకృష్ణన్ మాట్లాడుతూ మా మొట్టమొదటి ప్రత్యేక మహిళల రహస్య సంరక్షణ ఉత్పత్తులను ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల కోసం దక్షిణ భారతదేశంలో ప్రారంభించిన సిరీస్‌లో ఇది రెండోదన్నారు. మొదటి లాంచ్ చెన్నైలో 6 జూలై 2024న జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో 125 ఫ్రాంచైజీ స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామన్నారు. 2025-26 నాటికి భారతదేశం మొత్తం కవర్ చేయనున్నామని తెలిపారు. వెయ్యి మహిళా పారిశ్రామికవేత్తల ఫ్రాంచైజీ భాగస్వామిగా ప్రపంచ బ్రాండ్‌గా మార్చడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ అవుట్‌లెట్‌లలో మా ఉత్పత్తుల లభ్యతను సులభతరం చేయడానికి, వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ లభ్యత కోసం సూపర్ స్టాకిస్ట్ కు వెళ్లామన్నారు. హెరావి పింక్ స్టోర్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకృష్ణన్ డైనమిక్ పర్సనాలిటీ, మాజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, 25 సంవత్సరాల కార్పొరేట్ అనుభవంతో మహిళల సాధికారత కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే దృక్పథం, నమ్మకం గల వ్యక్తి. పరిశ్రమపై అవగాహనతో భారతదేశ రహస్య వెల్‌నెస్ ఉత్పత్తులను ప్రారంభించేందుకు దానిని విప్లవాత్మకంగా మార్చడానికి తన నైపుణ్యాన్ని ఉపయోగిస్తున్నారు.




Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.